Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, జూలై12, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## నేడు 47 కేంద్రాల్లో రోజ్‌గార్ మేళా

### 51 వేల మందికి నియామక పత్రాలను అందజేయనున్న ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో భాగంగా కేంద్రం నేడు 16వ రోజ్‌గార్ మేళాను నిర్వహించనుంది. శనివారం ఉదయం 11 గంటలకు ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్తంగా 51 వేల మందికి నియామక పత్రాలు అందజేయనున్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన 15 రోజ్‌గార్ మేళాల ద్వారా 10 లక్షల మందికి పైగా నియామక పత్రాలను ప్రభుత్వం అందజేసింది. రైల్వే, హెూం, తపాలా, ఆరోగ్యం కుటుంబ సంక్షేమం, ఆర్థిక సేవలు తదితర ముఖ్యమైన శాఖల్లో ఈ నియామకాలను చేపట్టింది. శనివారం నియామక పత్రాల పంపిణీ అనంతరం ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగిస్తారు.



# కోర్టుల్లో కేసులు పడకుండా చూడండి

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై సీఎం రేవంత్

### సామాజిక సామరస్యం దెబ్బతినకుండా చూడాలి

### బీసీ సంఘాలతో సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

### హైకోర్టు, సుప్రీంలో కేవియట్లు వేయాలి: ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్:రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాల ప్రజలకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు దక్కేంతవరకు అందరం కలిసి కాపలా కాద్దామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. 'మా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంది. మా పక్షం నుంచి పూర్తిస్థాయిలో మద్దతుగా ఉంటాం. ఏం జరుగుతుందనేది గమనిస్తూనే ఉంటాం. మీరు కూడా కాపలా కాయాలి. బీసీ రిజర్వేషన్లపై న్యాయపరమైన చిక్కులు రాకుండా చూసుకోవాలి'అని బీసీ సంఘాల నేతలతో సీఎం అన్నట్లు తెలిసింది.

2లో

## వందలాది మంది దౌత్యవేత్తలు, సివిల్ సర్వెంట్లకు ట్రంప్ ప్రభుత్వం షాక్!


- తొలగించేందుకు అమెరికా సిద్ధం
- తొలగింపు జాబితాలో 1107 మంది సివిల్ సర్వెంట్లు, 246 మంది దౌత్యవేత్తలు
- లేఆఫ్ నోటీసులు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడి



2లో

## రాజాసింగ్ రాజీనామాకు బీజేపీ ఆమోదం

- పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా వ్యవహరించనందువల్లేనని వెల్లడి
- ఎమ్మెల్యే పదవిపై అనర్హత వేటు వేసేలా త్వరలో స్పీకర్‌కు లేఖ?
- చివరి శ్వాస దాకా హిందుత్వం కోసం పనిచేస్తా.. రాజాసింగ్ స్పష్టీకరణ





## రాష్ట్రంలో జనాభా వృద్ధికి మంచి పాలసీ తెస్తాం

- జనాభా ఇకముందు దేశానికి భారం కాదు.. ఆస్తి
- ఆనాడు కుటుంబ నియంత్రణను ప్రోత్సహించా..
- జనాభాను వృద్ధిచేయలని నేడు నేనే చెబుతున్నా
- అధిక జనాభా ఉన్న దేశాలవైపు ప్రపంచం చూపు
- ఆఫీసుల్లో చైల్డ్‌కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం

అమరావతి: జనమే బలమని, జనాభా పెరుగుదలకు త్వరలో మంచి పాలసీ తీసుకొస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం వెలగపూడి సచివాలయంలో నిర్వహించిన మొదటి అమరావతి సమ్మిట్‌కు ఆయన హాజరయ్యారు. 'జనాభా నిర్వహణ విధానం- ప్రతి కుటుంబం ముఖ్యం - మీ అభిప్రాయం వర్గదర్శనం' అనే భావనతో రపొందింన సర్వేను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి వట్లాడారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని చెప్పిన గురజాడ అప్పారావు స్ఫూర్తితో ముందుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. 'ఒకప్పుడు

2లో



## రోహిత్‌ను ఆత్మహత్యకు ప్రేరేపించిన వారికి ఉన్నత పదవులా?

- ఇప్పటి బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు... అప్పుడు హెచ్‌సీయూ వద్ద ధర్నా చేసి రోహిత్‌పై ఒత్తిడి తెచ్చారు
- దళితులను ఇబ్బందిపెట్టే వారికి బీజేపీ పట్టం కడుతోంది
- ఢిల్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2లో



## ఎన్నికల హైజాక్‌కు బీజేపీ కుట్ర

- బీజేపీ కోసమే ఈసీ పనిచేస్తోంది
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- రాజ్యాంగం నుంచి సెక్యులరిజం, సోషలిజాన్ని తొలగించే కుట్ర: ఖర్గే

భువనేశ్వర్, జూలై 11: మహారాష్ట్రలో మాదిరిగా బిహార్లోనూ ఎన్నికల హైజాక్‌కు బీజేపీ ప్రయత్నాలు చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మరోసారి ఆరోపించారు. ఎన్నికల కమిషన్ (ఈసీ) తన విధులు తాను నిర్వర్తించకుండా.. అధికార పార్టీ కోసమే పనిచేస్తోందన్నారు. శుక్రవారం ఒడిసా రాజధాని భువనేశ్వర్‌లో కాంగ్రెస్ నిర్వహించిన 'సంవిధాన్ బచావో సమావేశ్'లో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది చివరిలో జరిగే బిహార్ ఎన్నికలను హైజాక్ చేయకుండా బీజేపీని అడ్డుకోవాలని ఇండి యా కూటమి పార్టీలు నిర్ణయించాయని తెలిపారు. ఆ పార్టీ దేశవ్యాప్తంగా రాజ్యాంగంపై దాడిచేస్తోందన్నారు. 'బీజేపీ తన ప్రభుత్వాన్ని ఐదారుగురు పారిశ్రామికవేత్తల కోసమే నడుపుతోంది. సాధారణ ప్రజల కోసం అది

2లో



## ప్రాజెక్టులపై ఆధారాలతో వచ్చి మాట్లాడతాం

- నదీ జలాలపై సీఎంది 'కవర్ పాయింట్ ప్రజెంటేషన్'
- కేబినెట్ నిర్ణయాలు,నోట్ అడిగితే ఇవ్వడం లేదు
- కమిషన్‌కు ఇచ్చిన వివరాలు మాకెందుకు ఇవ్వరు?
- కాళేశ్వరంపై ఘోష్ కమిషన్‌కు అదనపు వివరాలు అందజేత

2లో

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

### 90% కైవసం చేసుకుంటాం: కోమటిరెడ్డి కాంగ్రెస్‌తోనే న్యాయం: దామోదర బీఆర్ఎస్ పాలనలో అధోగతి: జూపల్లి

ఆమనగల్లు: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని, 90 శాతం స్థానాలు కైవసం చేసుకుంటామని మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతోందని, ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలంతా కష్టాల నుంచి వైదొలిగి సంతోషంగా ఉన్నారని చెప్పారు. రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండల కేంద్రంలో శుక్రవారం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు పర్యటించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డిలతో కలిసి మాడ్గుల మండల

2లో





## అమరావతి నిర్మాణ బాధ్యత కేంద్రానిదే

### 2వ విడత పూలింగ్‌కు కాంగ్రెస్ వ్యతిరేకం: షర్మిల

### రాజధాని అమరావతిలో పర్యటన

తుళ్లూరు: చంద్రబాబుతోనే కేంద్రంలో వెదీ ప్రభుత్వం నిలబడి ఉంది అని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. శుక్రవారం రాజధాని గ్రామం ఉద్దండ్రాయునిపాలెంలో ప్రధాని వెదీ రాజధాని అమరావతికి శంకుస్థాపన చేసిన ప్రదేశాన్ని ఆమె సందర్శించారు. 16 వేల గ్రావల నుంచి తెచ్చిన నీరు, మట్టిని పరిశీలించారు. శిలాఫలకం వద్ద కర్చొని నిరసన వ్యక్తం

# వందలాది మంది దౌత్యవేత్తలు, సివిల్ సర్వెంట్లకు ట్రంప్ ప్రభుత్వం షాక్!

డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం వందల సంఖ్యలో ఉన్నతాధికారులను తొలగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ తొలగింపు జాబితాలో 1,107 మంది సివిల్ సర్వెంట్లు, స్థానికంగా పనిచేస్తున్న 246 మంది దౌత్యవేత్తలు ఉన్నారని సమాచారం. సంబంధిత వర్గాల సమాచారం మేరకు, వీరికి లేఆఫ్ నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభమైంది. నోటీసులు అందుకున్న దౌత్యవేత్తలు, సివిల్ సర్వెంట్లు 120 రోజుల పాటు సెలవుల్లో ఉంటారని, ఆ తర్వాత వారిని అధికారికంగా ఉద్యోగం నుంచి తొలగించనున్నట్లు తెలుస్తోంది. అయితే, వీరిలో ఎక్కువ మందికి 60 రోజుల సమయం మాత్రమే ఇచ్చినట్లు సమాచారం. శాఖల పునర్వ్యవస్థీకరణలో భాగంగా దౌత్య ప్రాధాన్యతలపై దృష్టి సారించామని తాజా నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ట్రంప్, విదేశాంగ మంత్రి మార్కో రుబియోతో పాటు వారి మిత్రపక్షాలు ఈ నిర్ణయాన్ని సమర్థిస్తున్నాయి. అయితే, ప్రస్తుత మరియు మాజీ దౌత్యవేత్తలు మాత్రం దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ చర్యల వలన విదేశాల్లో ఇప్పటికే ఉన్న ముప్పుతో పాటు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం బలహీనపడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాల కోతలను నిలిపివేయాలని కోరుతూ అమెరికన్ ఫారెన్ సర్వీసెస్ అసోసియేషన్ గత నెలలోనే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. విదేశీ సేవలు అందించే ఈ విభాగానికి అంతరాయం కలిగించడం జాతీయ ప్రయోజనాలను ప్రమాదంలో పడేస్తుందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికన్లపై దీని ప్రభావం పడుతుందని సంస్థ అధ్యక్షుడు టామ్ ఆందోళన వ్యక్తం చేశారు.

# రాజాసింగ్ రాజీనామాకు బీజేపీ ఆమోదం

హైదరాబాద్:గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు బీజేపీ షాక్ ఇచ్చింది. అనూహ్యంగా పది రోజుల వ్యవధిలోనే ఆయన రాజీనామాను పార్టీ జాతీయ నాయకత్వం ఆమోదించింది. గత నెల 30న ఆయన పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. నాటి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అదే రోజు ఆయన రాజీనామా లేఖను జాతీయ నాయకత్వానికి నివేదించారు. “రాజీనామా లేఖలో మీరు ప్రస్తావించిన అంశాలు అసంబద్ధంగా ఉన్నాయి. పార్టీ సిద్ధాంతానికి, ప్రాథమిక సూత్రాలకు పొంతన లేకుండా ఉన్నాయి. మీ రాజీనామాను పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు ఆమోదిస్తున్నాం” అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్.. రాజాసింగ్‌కు లేఖ రాశారు. కాగా, పార్టీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక సందర్భంగా రాజాసింగ్ చేసిన విమర్శలను బీజేపీ జాతీయ నాయకత్వం సీరియస్‌గా తీసుకుంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.రాంచందర్‌రావు ఎన్నికపై బహిరంగ విమర్శలు చేశారు. రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జులు సునీల్ బన్సల్, అభయ్ పాటిల్‌తో పాటు కేంద్ర మంత్రి, రాష్ట్ర పార్టీ అధ్యక్ష ఎన్నిక రిటర్నింగ్ అధికారి శోభ కూడా రాజాసింగ్ వైఖరిని తప్పుబడుతూ జాతీయ నాయకత్వానికి అదే రోజు నివేదించారు. అప్పటికే ఒకమారు సస్పెన్షన్‌కు గురై, ఏడాది అనంతరం, తిరిగి పార్టీలోకి వచ్చిన రాజాసింగ్, ఆ తర్వాత కూడా పలుమార్లు రాష్ట్ర పార్టీ ముఖ్యులపై బహిరంగ విమర్శలు చేశారు. కేంద్ర మంత్రి, నాటి రాష్ట్రపార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డిపైనా ఆరోపణలు చేశారు. చివరకు పార్టీ రాష్ట్ర కార్యాలయం వేదికగా గుప్పించిన విమర్శలు, పార్టీ జాతీయ నాయకత్వం ఆయనకు షాక్ ఇచ్చేలా చేశాయి. ఆవేశంలో ఆయన రాజీనామా చేసినా.. ఆ తర్వాత పార్టీలోకి తిరిగి వచ్చేందుకు రాజాసింగ్ ప్రయత్నాలు చేసుకున్నట్లు ప్రచారం జరిగింది. అయితే, జాతీయ నాయకత్వం సీరియస్‌గా ఉందన్న విషయం గ్రహించి, ఒకరిద్దరు ముఖ్యనేతలు సైతం ఆయనకు అండగా నిలిచేందుకు వెనుకడుగు వేశారని పార్టీ వర్గాలు తెలిపాయి.

# ఎన్నికల హైజాక్‌కు బీజేపీ కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

పనిచేయదు. నీరు, అడవులు, భూములు గిరిజనులకు చెందినవి. ఒడిసాలోని బీజేపీ ప్రభుత్వం షెడ్యూల్ ఏరియాలను విస్తరించే పంచాయతీల చట్టాన్ని అమలు చేయడం లేదు. అటవీ హక్కుల పట్టాలను గిరిజనులకు అందజేయడం లేదు. మేమొస్తే పెసా, గిరిజనుల చట్టాలను అమలు చేస్తాం. గిరిజనులకు వారి భూములను వారికి అప్పగిస్తాం. గతంలో ఒడిసా రాష్ట్రాన్ని బీజేడీ సర్కారు దోచుకుంది. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం ఆ పనిచేస్తోంది’ అని ఆయన విమర్శించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ కాషాయ పార్టీ.. రాజ్యాంగాన్ని మార్చాలని పనిగా పెట్టుకుందని.. రాజ్యాంగం నుంచి సెక్యులరిజం, సోషలిజాన్ని తొలగించేందుకు ఆ పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. బీజేపీ ఏలుబడిలో గిరిజనులు, దళితులు, మహిళలు, యువత సురక్షితంగా లేరన్నారు. పేదలను, గిరిజనులకు కాపాడేందుకు కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీ ఏ ప్రభుత్వం 2006లో అటవీ హక్కుల చట్టం తెచ్చిందని, అయితే మోదీ సర్కారు దానిని అమలు చేయడం లేదని ఆక్షేపించారు. పరిశ్రమల పేరిట ప్రతి చోటా అడవులను నాశనం చేస్తోందన్నారు. కాంగ్రెస్ దేశంలో 160 ప్రభుత్వ రంగ సంస్థ(పీఎసయూ)లను ఏర్పాటుచేస్తే.. వాటిలో 23 సంస్థలను బీజేపీ ప్రైవేటీకరించిందన్నారు. కాంగ్రెస్ సృష్టించిన ప్రజాసంపదను తన మిత్రులకు మోదీ అమ్మేస్తున్నారని ఖర్గే ఆరోపించారు.

# అమరావతి నిర్మాణ బాధ్యత కేంద్రానిదే

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. రాజధాని అమరావతికి 2015లో శంకుస్థాపన చేసిన వెదీ అభివృద్ధికి సహకరించలేదని మండిపడ్డారు. శంకుస్థాన ప్రదేశంలో మీడియతో షర్మిల వట్లాడారు. ‘ఢిల్లీని తలదన్నే రాజధాని నిర్మాణం జరుగుతుందని ఉత్తుత్తి కబుర్లు చెప్పి వెదీ... మట్టి, నీరు ఇచ్చి వెళ్లారు. మొన్న రాజధాని పునఃప్రారంభ పనులు కడా ఇదే బాపతు. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ బ్యాంకు నుంచి అప్పులు తీసుకొని రాజధాని కట్టటమేంటి?రాజధాని అమరావతిని అభివృద్ధి చేయలని కేంద్రాన్ని కాలర్ పట్టుకొని అడగకుండా... చంద్రబాబు ఎందుకు అప్పులు తీసుకుంటున్నాడు? అమరావతి నిర్మాణం చేపట్టాల్సిన బాధ్యత కేంద్రానిదే. రెండవ విడత పూలింగ్‌కు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం. రైతుల తరఫున పోరాటం చేస్తాం. రియల్ ఎస్టేట్ కోసమే రెండవ విడత భూ సమీకరణ. అంతర్జాతీయ విమానాశ్రయానికి 5 వేల ఎకరాలు కావాలని చంద్రబాబు చెప్పటం విడ్డరంగా ఉంది. రాజధాని శంకుస్థాపన జరిగిన ప్రదేశంలోనే వెలుగు లేదు (కరెంట్). మరి అభివృద్ధి ఎలా చేస్తారు? అమ్ముకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తారా? జగన్‌రెడ్డి మడు రాజధానుల పాట పాడి ఒకటికి కడా తికానా లేకుండా చేశాడు. అమరావతిలో భ వఫియ నడుస్తోంది’ అని షర్మిల ప్రశ్నించారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం


(మొదటి పేజీ తరువాయి)

కేంద్రంలో రూ.12.70 కోట్లతో నూతనంగా నిర్మించే 30 పడకల ఆస్పత్రి భవనానికి మంత్రి దామోదర శంకుస్థాపన చేశారు. ఆమనగల్లు మండలం కోనాపూర్ నుంచి మాడ్గుల మండల కేంద్రం వరకు రూ. 45 కోట్లతో చేపట్టే, మాడ్గుల నుంచి అందుగులకు రూ.30 కోట్లతో నిర్మించే బీటీ డబుల్ రోడ్డు విస్తరణ పనులకు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. 220 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను మంత్రి జూపల్లి పంపిణీ చేశారు. అనంతరం వాసవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సభలో మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెసకు విజయసోపానమన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం నెరవేరుస్తూ 18 నెలల పాలనలో ప్రజలకు మరింత చేరువైందని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో జనాభా వృద్ధికి మంచి పాలసీ తెస్తాం

(మొదటి పేజీ తరువాయి)

నేను కుటుంబ నియంత్రణను ప్రోత్సహించాను. ఇప్పుడు జనాభా వృద్ధి కావాలని కోరుతున్నాను. దేశానికి బలమైన ఆర్థిక వనరు జనాభాయే. జనాభా నియంత్రణపై కాదు.. నిర్వహణపై దృష్టి సారించాలి. జనాభాను భారంగా కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చింది.” అని చంద్రబాబు తెలిపారు. వికసిత భారత్ – 2047, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు జనాభా పెరుగుదల ఎంతో కీలకమన్నారు. రాబోయే 20 ఏళ్లలో వచ్చే పెనుమార్పులకు అంతా సిద్ధంగా ఉండాన్నారు. అభివృద్ధి ఉన్న చోటుకు ప్రజలు ఎలా వలస వస్తారనడానికి హైదరాబాద్ ఒక ఉదాహరణగా పేర్కొన్నారు. “జనాభా ఎప్పటికీ భారం కాదు. అదే మనకు తిరుగులేని ఆస్తి. 140 కోట్ల జనాభాతో మన దేశం చైనాను వెనక్కు నెట్టింది. అయితే, ప్రపంచవ్యాప్తంగా జనాభాతోపాటు జననాల రేటు కడా తగ్గిపోతోంది. యువశక్తి తగ్గిపోయి వృద్ధులు పెరుగుతున్నారు. ఏ దేశంలో వయోజన సమస్య వస్తుందో అక్కడ వృద్ధిరేటు నిలిపోతుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని, పిల్లలను కనేవారికి కొన్ని దేశాలు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయి. జపాన్‌లో పిల్లలు స్కల్‌కు వెళ్లేవరకు చైల్డ్ కేర్ సేవలను అందించడంతోపాటు చదువుకు ఆర్థిక సాయం లేదా ఉచిత విద్య అందిస్తున్నారు. ఎక్కువ మంది పిల్లలుంటే ఇల్లు కట్టుకునేందుకు ఆర్థికసాయంతోపాటు తక్కువకు ఇల్లు అద్దెకు ఇస్తున్నారు. దక్షిణ కొరియలో నెలవారీగా ప్రత్యక్ష నగదు బహుమతులు అందించడంతోపాటు వివాహం, కాన్పులకు సాయం చేస్తున్నారు. సింగపూర్‌లో బేబీ బోనస్ స్కీమ్ కింద పుట్టిన ప్రతి శిశువుకు కొంత



నగదు అందిస్తున్నారు. వ్యచ్ సేవింగ్స్ కింద ప్రభుత్వ సొమ్మును జోడించి పిల్లల ఖాతాల్లో వేస్తున్నారు. రష్యాలో రెండో బిడ్డను కంటే ఫ్రీ హెల్త్‌కేర్ కింద గర్భిణీలకు ఉచిత వైద్యం అందిస్తున్నారు. హంగరీలో నలుగురి కంటే ఎక్కువ పిల్లలు ఉన్న వారికి జీవితాంతం ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇస్తున్నారు. చైనాలో ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలుంటే ర.12 లక్షలు సాయం చేస్తున్నారు. మన వద్ద ఖర్చులు పెరుగుతున్నాయని పిల్లల్ని కనడానికి ఎక్కువమంది ఇష్టపడటం లేదు. ఈ పరిస్థితి వరాలి. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. కుటుంబ వ్యవస్థ మనకు వారసత్వంగా వచ్చింది. గత కొన్నేళ్ల వరకు ఇంట్లో ప్రతి ఒక్కరికీ 5 కేజీలు చొప్పున బియ్యం ఇచ్చేవాళ్లం. ఐదుగురు ఉంటే 25 కేజీలు ఇచ్చేవాళ్లం. అంతకంటే ఎక్కువ మంది ఉంటే బియ్యం ఇచ్చేవాళ్లం కాదు. కానీ ఇప్పుడు పరిస్థితి వరింది. ఒక కుటుంబంలో పది మంది ఉన్నా 50 కేజీల కంటే ఎక్కువ ఇచ్చే దానిపై ఆలోచిస్తున్నాం. నేను మహిళా పక్షపాతిని. ఇంటికే పరిమితమైన మహిళల కోసం నేను డ్వాక్రా, మెప్మా సంఘలు పెట్టి ఆర్థిక చేయత అందించాను. నా తల్లి కట్టెల పొయ్యిపై వంట చేసేటప్పుడు పడిన కష్టం చసి ఏ ఆడబిడ్డకు అలాంటి కష్టం రాకడదని దేశంలోనే మొదటిసారిగా దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం.

**కుప్పంలో తొలి జనాభా నిర్వహణ సంస్థ..**

కుప్పంలో మైనా మహిళా ఫౌండేషన్ అనే సంస్థ జనాభా నిర్వహణ కోసం పనిచేస్తోందని సీఎం తెలిపారు. ఇలాంటి సంస్థ రాష్ట్రంలోనే మొదటిదని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ మహేంద్రదేవ్, ఉన్నతాధికారులు పీయశ్ కువర్, ఎంటీ కృష్ణబాబు, సర్యకువరి, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కువర్, రావంజనేయులు, మైనా మహిళా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుహానీ జలోటా, పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ ఎమ్.ప్రకాశమ్మ, సంజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**సర్వేలో ఇద్దరు పిల్లలకే అత్యధికుల ఓటు**

శుక్రవారం సచివాలయం వద్ద నిర్వహింన సమావేశంలో ‘జనాభా నిర్వహణ విధానం... ప్రతి కుటుంబం ముఖ్యం... మీ అభిప్రాయం వర్గదర్శనం’ అనే కాన్సెప్టతో సర్వేను ప్రారంభించారు. హాజరైన వారికి అక్కడి టేబుళ్లపై ఉంచిన క్యఆర్ కోడ్‌ను తమ సెల్‌ఫోన్‌లో స్కాన్ చేయాలని సూంచారు. స్కాన్ చేయగానే.. తెలుగు, ఇంగ్లీషు భాషల్లో కనిపింన 9 ప్రశ్నలకు సమాధానాలు పూర్తి చేయాలన్నారు.

# కోర్టుల్లో కేసులు పడకుండా చూడండి

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఆర్డినెన్స్ జారీచేయాలని మంత్రివర్గం నిర్ణయించిన నేపథ్యంలో జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో పలు బీసీ సంఘాల నేతలు శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వారితో సీఎం దాదాపు 45 నిమిషాలపాటు పలు అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ముఖ్యంగా ఆర్డినెన్స్ అనంతరం అటు రాష్ట్ర ప్రభుత్వం పరంగా, ఇటు న్యాయపరంగా చిక్కులు రాకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. రిజర్వేషన్లను సాధించుకునేంత వరకు బీసీ వర్గాలు సమన్వయంతో ఉండాలని, సామాజిక సామరస్యం దెబ్బతినకుండా చూసుకోవాలని సీఎం సూచించినట్లు సమాచారం. న్యాయస్థానాల్లో కేసులు పడకుండా చూడాలని, ఒకవేళ ఎవరైనా కేసులు వేసినా వాటి ప్రభావంతో నష్టం జరగకుండా ఇటు హైకోర్టులోనూ, అటు సుప్రీంకోర్టులోనూ కేవియట్ పిటిషన్లు వేయాలని సీఎంను ఆర్.కృష్ణయ్య కోరినట్లు తెలిసింది.

**కోర్టుకెళ్లినా గెలిచేది బీసీలే: ఆర్.కృష్ణయ్య**

సీఎం రేవంత్‌ను కలిసిన అనంతరం ఆర్.కృష్ణయ్య ‘సాక్షి’తో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యయుతంగా, రాజ్యాంగబద్ధమైన వాటా 75 ఏళ్ల తర్వాత బీసీలకు అందుతోందని.. దీనికి ఎవరూ అడ్డుపడొద్దని విజ్ఞప్తి చేశారు. ‘బీసీల జనాభా లెక్కలు అందుబాటులో ఉన్నాయి. అసెంబ్లీలో బిల్లు పాసైనందున చట్టబద్ధత వచ్చింది. అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు 50 శాతం రిజర్వేషన్ల సీలింగ్‌ను సుప్రీంకోర్టు ఎత్తివేసింది. ఈ నేపథ్యంలో ఎవరైనా కోర్టుల్లో కేసులు వేసినా గెలిచేది బీసీలే. కానీ ఎవరినీ కేసులు వేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. ఒకవేళ ఎవరైనా కేసులు వేసినా కోర్టుల్లో పోరాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంచి న్యాయవాదులను పెట్టాలి. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కేసులు వేసేందుకు పార్టీల పరంగా ఎవరైనా ప్రోత్సహించినట్లు తెలిస్తే వారిని బయటకు లాగుతాం. బీసీ ప్రజల కోర్టులో నిలబెట్టి ఆ పార్టీల భరతం పడతాం’అని హెచ్చరించారు. సీఎం రేవంత్‌ను కలిసిన వారిలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ తదితరులున్నారు. అంతకుముందు బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. మంత్రివర్గ నిర్ణయం బీసీల పోరాట విజయమని పేర్కొన్నారు.

# రోహిత్‌ను ఆత్మహత్యకు ప్రేరేపించిన వారికి ఉన్నత పదవులా?

న్యూఢిల్లీ: పరిశోధక విద్యార్థి రోహిత్ వేములను ఆత్మహత్యకు ప్రేరేపించిన వారికి బీజేపీ పెద్దపీట వేసి, ఉన్నత పదవులను కట్టబెట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. అప్పట్లో ఎమ్మెల్సీగా ఉన్న ప్రస్తుత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు హెచ్‌సీయూ ఎదుట ఆందోళన చేశారని గుర్తు చేశారు. రాంచందర్‌రావు ఒత్తిడి కారణంగా ఆ సమయంలో అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్‌లో ఉన్న విద్యార్థులపై యూనివర్సిటీ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇంతటి ఘటనకు కారకుడైన రాంచందర్‌రావుపై చర్యలు తీసుకోకుండా అధ్యక్ష పదవి ఇచ్చి న బీజేపీ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ఢిల్లీలోని ఏఐసీసీ కేంద్ర కార్యాలయంలో ఏఐసీసీ ఎస్సీ విభాగం చైర్మన్ రాజేంద్ర పాల్ గౌతమ్‌తో కలిసి భట్టి మీడియాతో మాట్లాడారు. రోహిత్ వేముల కేసును తాము పునర్విచారణ చేసేందుకు కోర్టును ఆశ్రయించినట్లు భట్టి చెప్పారు. అతని మృతికి కారకులైన వారిని వదిలేది లేదని హెచ్చరించారు. రోహిత్ ఆత్మహత్య వంటి ఘటనలు దేశంలో పునరావృతం కాకుండా ఉండేందుకు ముందుగా రాష్ట్రంలో ప్రత్యేక చట్టాన్ని తెస్తున్నట్లు చెప్పారు.

**పదవులు కట్టబెడతారా?**

‘హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అడ్మిషన్లు తీసుకునే దళిత విద్యార్థులందరికీ అడ్మిషన్‌తోపాటు ఇంత విషం, ఒక తాడును కూడా ఇస్తే ఉరి వేసుకోవడానికి పనికొస్తుందని రోహిత్ వేముల వీసీకి రాసిన సూసైడ్ నోట్‌లో ఉంది. అప్పట్లో ఈ సూసైడ్ నోట్ దేశ ప్రజల మనసులను కలచివేసింది. వర్సిటీలో ఆత్మగౌరవంతో బతకడానికి కావలసిన హక్కులు కల్పించండి అంటూ అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ యూనివర్సిటీలో జరుగుతున్న ఘటనలపై వీసీకి వినతి పత్రం ఇచ్చి ంది. ఈ పరిణామాన్ని జీర్ణించుకోలేని వర్సిటీ ఏబీవీపీ యూనిట్ అధ్యక్షుడు సుశీల్ కుమార్.. రోహిత్‌తోపాటు మరో నలుగురు అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ సభ్యులను దేశద్రోహులుగా చిత్రీకరిస్తూ వీసీకి ఫిర్యాదు చేశారు. ఆ నలుగురిపై పోలీసు కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని వీసీపై ఒత్తిడి తీసుకురావడమే కాకుండా, కేంద్ర మానవ వనరుల శాఖ నుంచి నుంచి వీసీపై ఒత్తిడి తెచ్చారు. అదే సమయంలో ఎమ్మెల్సీ రాంచందర్‌రావు ఒత్తిడి తేవడంతో పోలీసులు



యూనియన్ సభ్యులపై కేసులు నమోదు చేశారు. నలుమూలల నుంచి వచ్చి న ఒత్తిడిని తట్టుకోలేక వర్సిటీ అధికారులు రోహిత్‌తోపాటు మరో నలుగురిని సస్పెండ్ చేయడంతో గత్యంతరం లేక రోహిత్ ఆత్మహత్యకు పాల్పడ్డారు’అని భట్టి విక్రమార్క చెప్పారు. పోలీసులపై ఒత్తిడి తెచ్చి కేసు నమోదు చేయించిన నాటి ఎమ్మెల్సీ రాంచందర్‌రావును ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించారని, రోహిత్ ఆత్మహత్యకు ప్రధాన కారకుడుగా భావిస్తున్న సుశీల్ కుమార్‌ను ఢిల్లీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమించారని మండిపడ్డారు. ఇటీవల కాలంలో బీఆర్ఎస్ నేతలు మితిమీరి వ్యాఖ్యలు చేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో, వారి నిర్ణయం ఏంటనేది వారికే తెలియదన్నారు. వీటిపై తాము ప్రశ్నిస్తే.. మితిమీరిన మాటలు మాట్లాడుతూ విచిత్రంగా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. శుక్రవారం ఢిల్లీలో భట్టి మీడియాతో చిట్‌చాట్ చేశారు. ‘మా ప్రభుత్వంలో ఎటువంటి ఇబ్బందులు లేవు. పవర్ షేరింగ్ అనేది ఏమీ లేదు. అందరం కలిసి టీం వర్క్‌గా పనిచేస్తున్నాం. మా ప్రభుత్వం బాగుంది. ఎన్నికల్లో ఇచ్చి న హామీలను ఒక్కోటి పూర్తిస్థాయిలో అమలు చేస్తూ ముందుకెళ్తున్నాం. ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటున్నాం. మహిళలకు ఉచిత బస్సు క్లిక్ అయ్యింది.. ఎంచక్కా మహిళలంతా ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఫోర్త్‌సిటీ పనులు జరుగుతున్నాయి, మూసీ సుందరీకరణను కచ్చితంగా ఈ హయాంలోనే పూర్తి చేస్తాం. రీజినల్ రింగ్ రోడ్ కూడా వస్తుంది. రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లోనూ డబుల్ ఇంజిన్ సర్కార్ రాదు. బీజేపీ వాళ్ల మాటలు వినడం ప్రజలు ఎప్పుడో మానేశారు’అని భట్టి అన్నారు.

# ప్రాజెక్టులపై ఆధారాలతో వచ్చి మాట్లాడతాం

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దమ్ముంటే రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై సమగ్ర చర్చకు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటుచేయాలని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు సవాల్ చేశారు. తాము పూర్తి సమాచారంతో వచ్చి అసెంబ్లీలో మాట్లాడుతామని ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లపై రాష్ట్ర మంత్రివర్గ సమావేశాల్లో ఆరుసార్లు నిర్ణయాలు జరిగాయని, శాసనసభలో మూడుమార్లు ఆమోదం పొందాయని తెలిపారు. కేబినెట్, అసెంబ్లీ సమావేశాల తేదీలు, అందులో జరిగిన చర్చ, ఇతర అంశాల వివరాలను కాళేశ్వరంపై విచారణ జరుపుతున్న ‘పీసీ ఘోష్ కమిషన్’కు అందజేసినట్లు చెప్పారు. కేబినెట్ నిర్ణయాల కంటే శాసనసభ ఆమోదం మరింత ఉత్తమం అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలు సి.లక్ష్మారెడ్డి, స్యుదీర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకటేశ్, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులతో కలిసి శుక్రవారం ఉదయం 11 గంటలకు పీసీ ఘోష్ కమిషన్‌ను కలిసి కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అదనపు సమాచారాన్ని హరీశ్‌రావు అందజేశారు. అనంతరం బీఆర్‌కే భవన్ వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ‘కమిషన్‌కు మా వద్ద ఉన్న అదనపు సమాచారం అందజేశాం. ఈ అంశానికి సంబంధించిన డాక్యుమెంట్లు ప్రభుత్వం వద్ద ఉన్నందున గతంలో తీసుకున్న కేబినెట్ నిర్ణయాలు, కేబినెట్ నోట్ తదితర సమాచారం కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జీఏడీ, నీటిపారుదల శాఖ కార్యదర్శులకు లేఖలు రాసినా స్పందన లేదు. దీంతో మాకు అందుబాటులో ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి నోట్ అందజేశాం. ప్రభుత్వం వద్ద పూర్తి వివరాలు ఉన్నా కమిషన్‌కు అందజేసిన సమాచారం మాకు ఇచ్చేందుకు ముందుకు రావడం లేదు. ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించకుండా కమిషన్‌ను తప్పుదోవ పట్టించేలా వివరాలు ఇస్తోందని మాకు అనుమానాలు ఉన్నాయి’అని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. ‘సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాభవన్ వేదికగా 50 ఏండ్ల ద్రోహ చరిత్రపై ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు. అది ‘కవర్ పాయింట్ ప్రజెంటేషన్’. కృష్ణా నదీ జలాల్లో గత ప్రభుత్వం 299:512 నిష్పత్తిలో వినియోగానికి శాశ్వత ఒప్పందం చేసుకుని సంతకాలు పెట్టిందని రేవంత్ పదేపదే పచ్చి అబద్ధాలు చెప్తున్నారు. ఉమ్మడి ఏపీలో జానారెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి చేతగాని నాయకుల వల్లే తెలంగాణకు 299 టీఎంసీలు తాత్కాలికంగా కేటాయించారు. ఆ అన్యాయాన్ని సరిదిద్దేందుకు కేసీఆర్ కేంద్రంతో పోరాడి సెక్షన్ 3ని సాధించి 763 టీఎంసీల వాటా కోసం పోరాటానికి బాటలు వేశారు.



# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రులు

జూబ్లీహిల్స్ 11 జులై (వాయిస్ టుడే) : వెంగల్ రావ్ నగర్, యూసఫ్ గుడా, షేక్ పేట్ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ , మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , మంత్రి వివేక్ వెంకటస్వామి , జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి. మోతె శ్రీలతా శోభన్ రెడ్డి, డిప్యూటి మెయర్, జిహెచ్ఎంసి.. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన , జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజారుద్దీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ యాదవ్, అసద్ టీపీసీసీ జనరల్ సెక్రటరి సి.ఎన్.రెడ్డి కార్పొరేటర్ రహ్మత్ నగర్, ఉపెందర్ రెడ్డి, సినియర్ నాయకులు హబీబా సుల్తాన, అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రంలో మోహన్ పాశంకు పీహెచ్డీ



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి మోహన్ పాశం డాక్టరేట్ కు అర్హత సాధించారు. %నూరాజ, రాజ–మీా% పద్ధతులను ఉపయోగించి మెంటెలుకాస్ట్ సోడియం, ప్రొప్రానోలోల్, ఫ్లెకనైడ్ లోని మలినాలను అంచనా వేయడానికి విశ్లేషణాత్మక పద్ధతి అభివృద్ధి, ధ్రువీకరణలపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శరత్ బాబు హరిదాస్యం శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.మోహన్ అధ్యయనం మూడు కీలకమైన ఔషధాలపై దృష్టి సారించిందన్నారు. అధునాతన క్రోమాటోగ్రాఫిక్ పద్ధతులను ఉపయోగించి, పరిశోధన ఫాస్పేట్ లేదా అమ్మోనియం ఫార్మేట్ బఫర్ల ప్రవణత మిశ్రమాలు, అసిటోనిట్రైల్, మిథనాల్, ఐసోప్రొపైల్ ఆల్కహాల్ వంటి సేంద్రీయ ద్రావకాలతో సీ18 నిలువు వరుసలను ఉపయోగించినట్టు వివరించారు. అభివృద్ధి చేసిన పద్ధుతులు ఆమ్ల, ప్రాథమిక, ఆక్సీకరణ, ఉష్ణ, ఫోటోలైటిక్ పరిస్థితులలో సమగ్ర ఒత్తిడి పరీక్ష ద్వారా స్థిరత్వాన్ని సూచించేవిగా నిర్ధారించారన్నారు. ప్రతి విశ్లేషణాత్మక పద్ధతి నిర్దిష్టత, పరమాణ పరిమితులు, సరళత, ఖచ్చితత్వం, దృఢత్వం కోసం కఠినంగా ధృవీకరించినట్టు తెలియజేశారు.

మోహన్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## శ్రావణ మాస బోనాలకు సౌకర్యాలు కల్పించండి

### – జోనల్ కమిషనర్ ను కోరిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఉప్పల్ డివిజన్ జరగబోయే శ్రావణ మాస బోనాలకు కావాల్సిన ఏర్పాట్లను చేయాలని కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డిని కోరారు. రజితపరమేశ్వర్ రెడ్డి శుక్రవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కలిసి శ్రావణ మాస బోనాలకు కల్పించాల్సిన సౌకర్యాలను గురించి వినతి పత్రం అందజేశారు. ఉప్పల్ లో శ్రావణ మాస బోనాలకు ప్రత్యేకత ఉందని ఈ సందర్భంగా రజితపరమేశ్వర్ రెడ్డి జడ్సీకి వివరించారు. నగరంలో ఆషాఢ మాసంలో బోనాలను నిర్వహిస్తే ఉప్పల్ శ్రావణ మాసంలో బోనాలు జరుగుతాయన్నారు.బోనాలను పురస్కరించుకొని అన్ని ఆలయాల వద్ద పారిశుద్ధ్యం, విద్యుత్ లైట్లు, తాగునీరు, ఇతర సౌకర్యాలను కల్పించాలని కోరారు. భక్తులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయిస్తామని జడ్సీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి ఫ్లోర్ లీడర్ ధర్మల్ల రాజశేఖర్ రెడ్డి,కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి పాల్గొన్నారు.



## రుద్రారం ఘటన అత్యంత దురదృష్టకరం

### అతి త్వరలో విగ్రహాల పున ప్రతిష్టాపన.. సీసీ కెమెరాలు ఏర్పాటు

### పరమత సహనానికి ప్రతీక పటాన్చెరు..

పటాన్చెరు: పటాన్చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలో గల ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం సాయంత్రం చోటు చేసుకున్న ఘటన అత్యంత దురదృష్టకరమని.. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పురోహితులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో చర్చించి అతి త్వరలో విగ్రహాల పున ప్రతిష్టాపనతో పాటు, సీసీ కెమెరాలు, బలిపీఠం, ఆలయం చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం ఉదయం గ్రామ పుర ప్రముఖులు, పోలీసు అధికారులతో కలిసి ఆలయాన్ని ఎమ్మెల్యే జిఎంఆర్ సందర్శించారు. ఆలయ పరిసరాలను పరిశీలించి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురువారం సాయంత్రం మతిస్థిమితం లేని వ్యక్తి ఈ ఘటనకు పాల్పడినట్లు విచారణలో తెలిసిందని తెలిపారు. ఘటన జరిగిన వెంటనే గ్రామ పెద్దలతో పాటు, పోలీసులు అధికారులతో చర్చించి ఆవాంఛనీయ ఘటన జరగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సమయమనంతో వ్యవహరించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పరమత సహనానికి పటాన్చెరు నియోజకవర్గం ప్రతీక అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, సిఐ వినాయక రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, రుద్రారం పీఏసీఎస్ చైర్మన్ పాండు, మాజీ ఎంపీటీసీలు రాజు, హరిప్రసాద్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, గోవర్ధన్, బజరంగ్దళ్ సుభాష్ శ్రీధర్ గౌడ్ మరియు,యువజన సంఘ సభ్యులు గ్రామ పెద్దలు,పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించిన కాటా శ్రీనివాస్ గౌడ్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అమీన్ పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పటాన్ చెరు అబ్జర్వర్, పరిగి శాసనసభ్యులు రామ్మోహన్, టీజీపీసీ చైర్మన్ డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి మరియు కో–అబ్జర్వర్ %డి% జనరల్ సెక్రటరీ దయాకర్ హాజరై పటాన్చెరు నియోజకవర్గంలో గ్రామ, మండల, బ్లాక్ స్థాయిల్లో కాంగ్రెస్ పార్టీ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. పార్టీ పునర్నిర్మాణంలో కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని, స్థానికంగా పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా, %బీజ%లకు 42% రిజర్వేషన్లు కల్పించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ చర్య ద్వారా వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలన్న కాంగ్రెస్ పార్టీ సంకల్పానికి ఇది నిదర్శనం అని నాయకులు తెలిపారు.



## బిజెపిని పూర్తి స్థాయిలో బలోపితం చేయగల సమర్థవంతమైన నాయకుడు రామచంద్ర రావు

హైదరాబాద్: జూలై 11బీ(వాయిస్ టూ డే): బిజెపి పార్టీని పూర్తి స్థాయిలో బలోపితం చేయగల సమర్థవంతమైన నాయకుడు రామచంద్ర రావు అని విజన్ 2047 ప్రొఫెషనల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ హరిచరణ్ అన్నారు. డాక్టర్ హరి చరణ్ , డాక్టర్ గౌతమ్ రావు ఆధ్వర్యంలో 2047 ప్రొఫెషనల్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి నాంపల్లి లోనీ రాష్ట్ర బిజెపి పార్టీ కార్యాలయంలో నూతన అధ్యక్షుడిగా నియమితులైన రామచంద్రరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం డాక్టర్ హరి చరణ్ మాట్లాడుతూ... పుట్టుకతోనే రామచంద్రరావు బిజెపి కండువా కప్పుకొని పార్టీకి సేవలు అందిస్తున్నారని కొనియాడారు. విద్య, వైద్యం, అవినీతి రహిత సమాజం లక్ష్యంగా విజన్ 2047 ముఖ్య ఉద్దేశమని, అది కేవలం బిజెపి పార్టీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తోనే సాధ్యమని,ఈ సమాజం కోసం రామచంద్రరావు సహకరించాలని కోరారు.



## ప్రతి కాలనీలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడమే లక్ష్యం

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్ జులై 11(వాయిస్ టుడే)( కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన కాలనీ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు..



## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జులై11 (వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి ఎస్ఎస్ఆర్ గార్డెన్ లో జరిగిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ బస్వరాజ్ సారయ్య, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కలిసి పాల్గొన్నారు..

అనంతరం కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం,బలోపేత అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నియోజకవర్గల ఇంచార్జ్ లు,అబ్జర్వర్ పారిజాత నర్సింహా రెడ్డి,దుర్గం భాస్కర్,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## బిజెపి సీనియర్ నాయకులు స్వర్గీయ చెరుకుపల్లి చంద్రా రెడ్డి 34 వ వర్ధంతి

కుత్బుల్లాపూర్ జులై 11(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామం బీజేపీ పార్టీ కార్పొరేటర్ కార్యాలయం లో బీజేపీ సీనియర్ నాయకులు స్వర్గీయ చెరుకుపల్లి చంద్రారెడ్డి 34 వ వర్ధంతి సందర్భంగా కార్పొరేటర్ కార్యాలయం లో కుత్బుల్లాపూర్ గ్రామస్తులు మరియు బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి చంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి మరియు బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ కార్యక్రమం లో డా.ఎస్.మల్లారెడ్డి శేఖర్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు రాజు,కట్ట కుమార్,రాజేష్,నర్సింహా రెడ్డి,బాలకిషన్, సంజీవ్ రెడ్డి, రాజయ్య,వీరారెడ్డి,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు,చిత్తారి,ప్రభాకర్ రెడ్డి,చక్రి,మల్లేశం,మురళి,సిద్దిరామ్ రెడ్డి,సురేష్ రెడ్డి,శ్రీను ముదిరాజ్,నందు గౌడ్,శ్రావణ్ గౌడ్,సందీప్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి,నాగ శ్రీనివాస్ రెడ్డి,మహేష్ గౌడ్,సుధీర్ రెడ్డి,నాగదీప్ గౌడ్, సురేష్, అర్జున్ ముదిరాజ్,ప్రసాద్ శర్మ, పాపయ్య,మహేష్,వర్మ,శ్రవణ్, ఈశ్వర్,శ్యామ్, శివ, హేమంత్, వరుణ్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## సర్వే నంబర్ 307,308 పరిరక్షణపై ప్రభుత్వ చర్యలు శుభపరిణం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్..



కుత్బుల్లాపూర్ జులై 11(వాయిస్ టుడే): గాజులరామారం లోని సర్వే నంబర్ 307,308 లలో ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని గత కొద్ది సంవత్సరాలుగా సిపిఐ చేస్తున్న పోరాట ఫలితంగా నేడు గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ అధికారులు ఆ స్థలం పరిరక్షణ కొరకు బడ్జెట్ కేటాయించడం శుభపరిణామమని ఇప్పటికైనా స్థానిక అధికారులు పేద ప్రజలు కబ్జాదారుల చేతిలో మోసపోకుండా చర్యలు చేపట్టాలని పత్రిక ప్రకటనలో పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ చర్యను స్వాగతించడం జరిగింది.



## శుక్రవారం రహేమత్ డివిజన్లో పర్యటించిన నుమాన్ మోహమ్మద్ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కోర్డినేటర్ ఇండియన్ ఓవరసీస్ కాంగ్రెస్ పార్టీ

జూబ్లీహిల్స్ 11 జులై (వాయిస్ టుడే): ఇండ్లపై నుండి పోతున్న హై టెన్షన్ వైర్లను పరిశీలించారు.. స్థానికులతో కలిసి వివరణ అడిగి తెలుసుకున్నారు.. అనేక సంవత్సరాల నుండి ఇండ్లో ఈ వైర్లు ఉన్నాయని మా ఇంట్లో ఉన్నాయని అనేకమంది విద్యుత్ షాక్ తో చనిపోవడం జరిగిందని ఎన్నిసార్లు నాయకులకు అధికారులకు తెలిపిన నిర్లక్ష్యం సమాధానం చెబుతున్నారు.. చనిపోయిన కుటుంబాలకు కూడా పార్మర్శించారు వైర్లు తొలగించే వరకు విద్యుత్ అధికారులతో పోరాటం చేస్తామని తెలిపారు.. జూబ్లీహిల్స్ ప్రజలతో అండగా ఉంటానని హామీ ఇచ్చారు..



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని నిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి గౌరవనీయులు ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని క్యాబినెట్ నిర్ణయించడం తో, ఈ సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, రేవంత్ రెడ్డి పొన్నం ప్రభాకర్,మహేష్ కుమార్ గౌడ్,చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియడం జరిగింది..ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ , మండల పార్టీ అధ్యక్షులు , మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ సంఘాల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## ఆషాడ మాస బోనాల కార్యక్రమం కోసం పండుగ కొరకు నిధులు మంజూరు

జూబ్లీహిల్స్ 11 జులై (వాయిస్ టుడే) వెంగల్ రావు నగర్.. జిపిఎస్ టెంపుల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని ఆరు డివిజన్ సంబంధించి అమ్మవారు దేవాలయాలకు ఆషాడ బోనాలు మహోత్సవాల సందర్భంగా 95 దేవస్థానాలకు 50 లక్షల 32 వేల ఒక వంద రూపాయలు నిధులు మంజూరయ్యాయి.. అందుకు సంబంధించిన చెక్కులను ఆయా దేవాలయాల కమిటీలకు మేయర్ గద్వాల విజయలక్ష్మి జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మహమ్మద్ అజారుద్దీన్ కార్పొరేటర్ ఎన్ రెడ్డి, దేదీప్యరావ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవీన్ యాదవ్ వెంగళరావు డివిజన్లోని జిటీఎస్ దేవస్థానంలో శుక్రవారం పంపిణీ చేయడమైనది సికింద్రాబాద్ ఇన్స్పెక్టర్ మధుబాబు ఈవో గుమ్మడిదల సుధాకర్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.. ఈ కార్యక్రమంలో వెంగళరావు నగర్ డివిజన్ నాయకులు శ్యామ్ ముదిరాజ్..విజయ ముదిరాజ్.. పవన్ ముదిరాజ్ సత్యనారాయణ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## యోగా శిక్షకులకు సన్మానం

సికింద్రాబాద్, జులై 11 (వాయిస్ టుడే ప్రతినిధి): గురు పౌర్ణమిను పురస్కరించుకొని యోగాలో సుదీర్ఘకాలంగా శిక్షణ అందజేస్తున్న శిక్షకులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక, మానసిక పోషణతో చేకూరుతుందని అన్నారు. అలాంటి యోగాను ప్రజలకు నేర్పిస్తూ అందరికీ ఆదర్శంగా ఉన్నారని శిక్షకులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు, ఆయుర్ ఆరోగ్య రహస్య మెడిటేషన్ యోగా (ఏఏఆర్ఎమ్వై) వ్యవస్థాపకులు తేళ్ల బాలరాజ్, ఎన్ వెంకటేశ్వర్ రావులను సన్మానించారు.




## విద్యార్థులు నాణ్యమైన పరిశోధనలు చేయాలి

### ప్రొఫెసర్ కుమార్

సికింద్రాబాద్, జులై 11 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యార్థులు నాణ్యమైన పరిశోధనలు చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కుమార్ సూచించారు. అప్పుడే ఆ పరిశోధనా ఫలాలు సమాజానికి ఉపయోగపడతాయని చెప్పారు. ఓయూ ఎకనామిక్స్ విభాగం, ఐసీఎస్ఎస్ఆర్ – ఎస్ఆర్సీ సంయుక్తంగా 'అకాడమిక్ రైటింగ్ ఇన్ సోషల్ సైన్సెస్ ఫర్ యంగ్ ఫ్యాకల్టీ, రీసెర్చ్ స్కాలర్స్' పై మూడు రోజుల వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నారు. ఆర్ట్స్ కళాశాలలోని సెంటనరీ ఈ – క్లాస్ రూమ్ లో నిర్వహించిన ఈ వర్క్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. సమాజ అభివృద్ధికి సామాజిక శాస్త్రాల పరిశోధనలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. పరిశోధనల పట్ల విద్యార్థులకు ఆసక్తిని పెంపొందింపజేయాలని సూచించారు. ఇటువంటి వర్క్ షాప్ ల వలన పరిశోధక విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. వర్క్ షాప్ నిర్వాహకులను అభినందించారు. రూ. 1.5 కోట్ల ప్రాజెక్టును సాధించిన ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. దక్షిణ భారతదేశంలో సామాజిక శాస్త్రాల పరిశోధనల అభివృద్ధికి ఐసీఎస్ఎస్ఆర్ విశేషంగా కృషి చేస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశిం, ఎకనామిక్స్ విభాగం హెడ్, వర్క్ షాప్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి సుధాకర్ రెడ్డి, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

# స్టాండింగ్ కమిటీలో రిపోర్టర్ల పై చర్చ కంటే సమస్యలపై చర్చిస్తే బాగుండేది

**తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ....**

**జిహెచ్ఎంసి పరిధిలో భారీగా పెరుగుతున్న అక్రమ నిర్మాణాల వార్తలను తట్టుకోలేకనే ఆరోపణలు..**

**ఒక్కొక్క కార్పొరేటర్ అక్రమ నిర్మాణాలపై కోట్లకు పడగలెత్తలేదా...?**

**గత ప్రభుత్వ అవినీతి కప్పిపుచ్చుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రిపోర్టర్ల పై ఆరోపణలు....**

**కాంగ్రెస్ ప్రభుత్వానికి రిపోర్టర్లకు దూరం పెంచడానికి కొంతమంది ప్రజాప్రతినిధుల కుట్రనా...?**

**అక్రమ నిర్మాణాలపై డిప్యూటీ జోనల్ కమిషనర్ల నిర్లక్ష్యంతో కోట్ల నష్టం....**

**మున్సిపల్ శాఖ సక్రమంగా నిర్వహిస్తే రాష్ట్ర బడ్జెట్ కు సరిపోయేంత నిధులు...**

సికింద్రాబాద్, జులై 11 (వాయిస్ టుడే ప్రతినిధి): జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు రిపోర్టర్ల పై చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదంగా మారాయని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ పేర్కొన్నారు. నకిలీ రిపోర్టర్లు ఒరిజినల్ రిపోర్టర్లు ఎలా ఉంటారు జిహెచ్ఎంసి స్టాండింగ్ సభ్యులు తెలపాలని సూచించారు. ఒక సంస్థలో పనిచేస్తున్న అందరి రిపోర్టర్లకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన కొంతమందికి ఇచ్చి చాలామందికి ఇవ్వకుండా పెద్దపెద్ద మీడియా సంస్థలు పనిచేస్తున్న రిపోర్టర్లు నకిలీ ఎలా అవుతారు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు మేయర్ తెలపాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నుండి జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న కార్పొరేటర్లు అదే ప్రజాప్రతినిధులు అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ కోట్లలో సంపాదించిన విషయంపై స్టాండింగ్ కౌన్సిల్లో చర్చిస్తే బాగుండేదని, నా డివిజన్లో ఎన్ని అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించిన అన్ని అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించిన అని గొప్పలు చెప్పుకుంటే దానిపై చర్చ జరిగి ఉంటే బాగుండేది కానీ వాళ్ళ అవినీతి అక్రమాలను బయటకు తీస్తున్న జర్నలిస్టులపై కక్ష సాధింపులు చేస్తూ రేవంత్ సర్కార్కు చెడ్డపేరు తీసుకొస్తున్న జిహెచ్ఎంసి కార్పొరేటర్ల పై జర్నలిస్టులు కచ్చితంగా వార్తలు రాయాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులు అంటేనే ప్రజల పక్షాన అని ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి పాలకుల దృష్టికి తీసుకువెళ్లే వారదులు అన్న విషయం అధికారులు పాలకులు మర్చిపోవడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల సమయంలో మీ వార్తలు కవర్ చేయడానికి అందరూ రిపోర్టర్లు కావాలి. మీ అవినీతి అక్రమాలను బయటకు తీస్తున్నందుకు ఇప్పుడు నకిలీ ఒరిజినల్ రిపోర్టర్ లంటూ పేర్లు పెట్టడం మీకే సాధ్యమని గౌటి రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని ఆర్ఎన్ఐ లేని పత్రికల రిపోర్టర్లు, యూట్యూబ్ ఛానల్ పేర్లతో అక్రమ నిర్మాణ దారులను వేధిస్తున్న విషయం నిజమేనని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలి దానిని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఎప్పటికీ ప్రోత్సహించదని తెలిపారు. కానీ మీడియా పేరుతో అందరిని ఒకే గుడికింద చూడడం ఎంతవరకు సమంజసమని ప్రతి డివిజన్లో ప్రజల సమస్యలపై వార్తలు రాస్తే ఒక్క కార్పొరేటర్ కూడా ప్రజలలో తిరగలేదని కేవలం రిపోర్టర్లు ఎవరిని ఇబ్బందులకు గురి చేయకూడదన్న సదుద్దేశంతో ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యాన్ని రాయడం లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పుడు ఉన్న కార్పొరేటర్ల పై జర్నలిస్టులందరూ వాస్తవాలు రాస్తే రాబోయే ఎలక్షన్లలో ఒక్క కార్పొరేటర్ డిపాజిట్ కూడా రాదని రిపోర్టర్లను చులకన చేస్తూ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుల సమావేశంలో చర్చించడం కాలం వృధా తప్ప ఇంకేమీ లేదన్నారు. జిహెచ్ఎంసి కార్పొరేషన్ పరిధిలో ఒక్కొక్క కార్పొరేటర్ కోట్లకు పరిగెత్తారని అదే జిహెచ్ఎంసి కి ఆదాయం తెచ్చిపెట్టే విధంగా ఒక్క కార్పొరేటర్ కూడా తన కర్తవ్యాన్ని నిర్వహించలేదని పేర్కొన్నారు. మున్సిపల్ శాఖ ఆదాయం కరెక్ట్ గా చేస్తే మన రాష్ట్ర బడ్జెట్ అంత ఉంటుందని అంత ఆదాయాన్ని పక్కదారి పట్టిస్తుంది ప్రజా ప్రతినిధులు అధికారులే అన్నారు. డిప్యూటీ కమిషనర్లు జోనల్ కమిషనర్ల అవినీతితోనే జిహెచ్ఎంసి పరిధిలో అక్రమ నిర్మాణాలు భారీగా వెలుస్తున్నాయన్నారు, జిహెచ్ఎంసి విజిలెన్స్ విభాగం ఉండి కూడా నిరుపయోగమేనని అన్నారు, కావాలంటే దానిపై చర్చ పెట్టాలని గౌటి రామకృష్ణ సూచించారు. జిహెచ్ఎంసి రోడ్ల మరమ్మత్తులు, వీధి దీపాలు, మొక్కల పెంపకాలు, పార్కుల నిర్వహణ, ఫుట్ పాత్ ల ఆక్రమణ ఇలాంటి అనేక సమస్యలు ఉన్నాయి, వాటిపై స్టాండింగ్ కమిటీ సభ్యులు చర్చలు జరపరు, సమస్యలు తీర్చరు కానీ రిపోర్టర్ల పై చర్చలు పేరుతో రిపోర్టర్ల మనోభావాలను దెబ్బతీయడాన్ని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

### గత ప్రభుత్వ కార్పొరేటర్లే రిపోర్టర్లపై ఆరోపణలకు ముఖ్య కారణం

గత ప్రభుత్వంలో చేసిన అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి ఇప్పుడు మీడియాపై రేవంత్ రెడ్డి సర్కార్ లో రిపోర్టర్లను చులకన చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి రిపోర్టర్లకు మధ్య దూరాన్ని పెంచడానికి కొంతమంది కార్పొరేటర్లు ఇలా చేయడం జరుగుతుందని, అవినీతి చేసింది గత ప్రభుత్వంలో, రిపోర్టర్ల పై ఆంక్షలు పెట్టేది కాంగ్రెస్ ప్రభుత్వంలోనా.? ఇది కేవలం రేవంత్ సర్కారుపై జరుగుతున్న రాజకీయ కుట్రగా గౌటి రామకృష్ణ పేర్కొన్నారు.

## మహిళ సంక్షేమ పథకాలను సద్వినియోగపరుచుకోండి

### కార్పొరేటర్ హేమలత....



సికింద్రాబాద్, జులై 11 (వాయిస్ టుడే ప్రతినిధి): మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేస్తు ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగపరుచుకోవాలని స్థానిక బన్సీలాల్ పేట్ డివిజన్ కార్పొరేటర్ కుర్మ హేమలత మహిళలకు సూచించారు. పట్టన మహిళా సమాఖ్య కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్న తలంపుతో వారి సంక్షేమానికి పెద్ద పీట వేస్తుంది. ఈ మేరకు స్వయం సహాయక సంఘాలు అలాగే స్త్రీ నిధి పథకం ద్వార వడ్డీ లేని రుణాలను అందజేయడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందని హర్షం వ్యక్తం చేస్తు గత రెండు సంవత్సరాలకు గాను త్వరలో రుణాల చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. డివిజన్ తో పాటు సర్కిల్ 29 పరిధిలో గల మహిళా సంఘాలలో తమ పేరు నమోదుపై దృష్టి సారించాలని, మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసియూసిడీ సీ.ఓస్ నర్సింహా, యాదయ, దయాకర్ వీరి తో పాటు ఆర్పీలు, బస్తి స్లాం సమైక్య అధ్యక్షురాలు, పెద్ద సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి...

### త్వరలో రాష్ట్రవ్యాప్త పర్యటనలు...జాతీయ వడ్డెర సంఘం నాయకులు...

సికింద్రాబాద్, జూలై 11 (వాయిస్ టుడే ప్రతినిధి): వడ్డెర లను ఎస్టీ జాబితాలో చేర్చాలని జాతీయ వడ్డెర సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జాతీయ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వేముల వెంకటేష్ సంతాప సభ ను ఘనంగా నిర్వహించారు. ఈ సభకు 33 జిల్లాల ముఖ్య నాయకులు హాజరై సంతాపం తెలియజేశారు. అనంతరం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. విద్యా, ఉద్యోగ రాజకీయపరంగా వడ్డర్లు వెనుకబడి ఉన్నారని తెలియజేశారు. వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. త్వరలో రాష్ట్రవ్యాప్త పర్యటన చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడుకొండలు, పీట్ల శ్రీధర్, వేముల రామకృష్ణ, మొగిలి, వల్లెపు శివ, పిట్ల గోపాల్, లక్ష్మీకాంతయ్య, లోకనాథం, మారయ్య, వల్లెపు గణేష్ ,పల్లెకు, రమేష్, భవాని విజయలక్ష్మి పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంపై రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం



కూకట్ పల్లి, జులై 11(వాయిస్ టుడే): పేద బడుగు బలహీన వర్గాలకు బీసీలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపేట వేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆశయసాధనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం అభినందనీయం అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంపై శుక్రవారం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి నివాసంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, మరియు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ల చిత్రపటాలకు రమేష్ తో పాటు పార్టీ నాయకులు పరమేశ్వర్ రెడ్డి, నర్సారెడ్డి భూపతిరెడ్డి తదితరులు పాలాభిషేకం చేశారు.

## ఫీజుల పెంపుకు కోర్ట్ అనుమతిపై ప్రభుత్వం కౌంటర్ వేయాలి

### మెడికల్ కాలేజీల అనుమతి, రాష్ట్ర వైద్యుల బృందం పాత్ర పై విచారణ చేపట్టాలి: ఎస్ఎఫ్ఐ



సికింద్రాబాద్, జూలై 11 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజుల పెంచాలని యాజమాన్యాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో, ఫీజుల విషయంలో ద్వంద్వ వైఖరిని అవలంభించకుండా ప్రభుత్వం వెంటనే కౌంటర్ దాఖలు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం తొందరగా విజ్ఞాన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్ రెడ్డి మాట్లాడారు. ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలు గత అనేక సంవత్సరాలు గా ఫీజులు భారీగా పెంచుకుంటూ పోతున్నాయని, సీట్లను బ్లాక్ చేస్తూ, బి కేటగిరీ సీట్లను డోనేషన్ల పేరుతో భారీగా వసూళ్లకు దిగబడుతున్నాయన్నారు. ఫ్యాకల్టీ కోసం, వసతుల కోసం ఖర్చులు చేస్తున్నామని ప్రకటిస్తూ ఖర్చులు పెంచుతున్నారనీ, ఈ రకంగా ఫీజులు పెంచకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు.


### మెడికల్ కాలేజీల అనుమతి, రాష్ట్ర వైద్యుల బృందం పాత్ర పై విచారణ చేపట్టాలి

కాళోజీ హెల్త్ యూనివర్శిటీ రిజెక్ట్ చేసిన నాలుగు ప్రైవేటు మెడికల్ కళాశాలలకు జాతీయ వైద్య కమీషన్ (ఎన్.ఎం.సి) అధికారులను ఆసరా చేసుకుని ఒక్క రోజులోనే అనుమతులు ఇచ్చారనీ ఆరోపించారు. ఈ అంశంపై రాష్ట్ర వైద్యుల బృందం పాత్రపై సిబిఐ విచారణ జరిపించాలనీ ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. కళాశాలలు అధ్వాన స్థితిలో ఉన్నా రాష్ట్ర వైద్యాధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయనీ, ప్రైవేటు కళాశాలలకు అడ్మిషన్లు కోసమే అనుమతులు ఇచ్చారన్నారు. రాష్ట్ర హెల్త్ యూనివర్శిటీ తనిఖీలు చేసి కనీస సౌకర్యాలు లేవని నోటీసులు ఇస్తే కనీసం విద్యార్థులు, రోగులు, ఫ్యాకల్టీ లు లేని రాజరాజేశ్వరి మెడికల్ కళాశాల, నోవా ఇన్సిస్టూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కళాశాల, సి.ఎం.ఆర్.మెడికల్ కళాశాలలపై. చర్యలు తీసుకొని వారి గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందన్నారు. రద్దు చేయని పక్షంలో ఆయా కళాశాలల ఎదుట ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించాలన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను నడపాలి

**ధర్మసమాజ్ పార్టీ ఇంచార్జ్ జి సంతోష్ మహారాజ్....**

**ముషీరాబాద్ డిప్యూటీ ఎమ్మార్వో కు వినతిపత్రం...**



సికింద్రాబాద్, జూలై 11 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆర్టీసీ ప్రత్యేకంగా బస్సులను నడపాలని ధర్మ సమాజ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ముషీరాబాద్ డిప్యూటీ ఎమ్మార్వో కృష్ణ మోహన్ యాదవ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ ఇంచార్జ్ జి సంతోష్ కుమార్ మాట్లాడారు. ప్రభుత్వ స్కూల్లో చదివే పేద విద్యార్థులకు ఆర్టీసీ ఉచితం ప్రత్యేకంగా బస్సులు నడపాలని కోరారు. రాష్ట్రంలో దాదాపు 26 వేల పైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో దాదాపు 22 లక్షల మంది పైగా విద్యార్థులు చదువుకుంటున్నారని, వీరందరూ పాఠశాలలకు దూరంగా నివాసం ఉంటున్నారని, వారికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి, ఆర్టీసీ యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వివిధ ప్రభుత్వ అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కిరణ్, శివ గౌడ్, శ్రీధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గీత వృత్తిలో ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

**జూలై 14న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరాహార దీక్షలు....**

**మేకపోతుల వెంకటరమణ....**




సికింద్రాబాద్, జూలై 11 (వాయిస్ టుడే ప్రతినిధి): కల్లు గీత వృత్తి లో ప్రమాదానికి గురైన గీత కార్మికులకు వెంటనే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలనీ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ డిమాండ్ చేశారు. శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బెల్లంకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మేకపోతుల వెంకటరమణ హాజరై మాట్లాడారు. కల్లుగీత వృత్తిలో ప్రమాదానికి గురైన 710 మంది గీత కార్మికులలో 130 మంది చనిపోయారనీ. 120 మంది శాశ్వత వికలాంగులు అయ్యారనీ, 460 మంది వికలాంగులయ్యారన్నారు. 710 మందికి 12 కోట్ల 96 లక్షలు ఎక్స్‌గ్రేషియా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉందనీ, కానీ ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందనీ మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వం ఎక్స్రేషియా చెల్లించాలని లేనిపక్షంలో జూలై 14 న ప్రమాద బాధితులతో అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. నిరాహార దీక్షకు ప్రమాద బాధితులు పెద్ద ఎత్తున హాజరై దీక్ష చేపట్టాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపునిచింది. ఈ మేరకు నిరాహార దీక్షకు సంబంధించిన గోడ పత్రిక ఆవిష్కరణ చేశారు. ఎక్స్‌గ్రేషియా గూర్చి అనేకసార్లు అధికారులకు, మంత్రులకు తెలియజేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదన్నారు. లస్కర్ గూడ లో జరిగిన కాటమయ్య రక్షణ కవచం పథకం ప్రారంభ సభలో ఎక్స్‌గ్రేషియా విషయం పై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్లామని, అదే సభలో ముఖ్యమంత్రి ఇప్పుడే ఈ రోజే డబ్బులు విడుదల చేస్తామని చెప్పారన్నారు. పక్కనే బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు లు ఉన్నారనీ గుర్తు చేశారు. సంవత్సరకాలం గడిచిన ఇంతవరకు ఎక్స్రేషియా చెల్లించలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రమాదం జరిగిన వారికి టాడి కార్పొరేషన్ నుండి తక్షణ సహాయం చనిపోయిన వారి కుటుంబాలకు 25,000 , దెబ్బలు తగిలిన వారికి 15,000 చొప్పున 2021 అక్టోబర్ నుండి ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి ఈ స్కీం నిలిపివేశారన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎక్స్రేషన్ చెల్లించాలన్నారు. లేని పక్షంలో చలో అసెంబ్లీ కార్యక్రమం కార్యక్రమానికి సిద్ధమౌతామన్నారు. ఈ కార్యక్రమంలో వి. వెంకట నరసయ్య,రాఘవేంద్ర, పొన్నం రాజయ్య, కప్పల లింగం గౌడ్, దొంతి ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కుమారస్వామి



తొర్రూరు, జులై 11 వాయిస్ టుడే : బాలల హక్కులు పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తొర్రూరు పట్టణానికి చెందిన దొనికెన కుమారస్వామి నియమితులయ్యారు. ప్రస్తుతం జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్న కుమారస్వామిని అదనంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగానియమిస్తూ ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కోటగిరి చంద్రశేఖర్ గౌడ్ శుక్రవారం నాడు ఐ.డీ. కార్డును విడుదల చేశారు. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా బాలల హక్కుల పరిరక్షణ కోసం ఎన్నో మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించి, సమాజాన్ని చైతన్యపరచి, సామాజికంగా చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ పదోన్నతి కల్పిస్తున్నట్లు తెలిపారు. కుమారస్వామి యొక్క ఆలోచనా విధానాలు కార్యక్రమాల రూపకల్పన ఆయా కార్యక్రమాలను సమాజంలోకి తీసుకెళ్ళి వారికి అవగాహన కల్పించే విధానం తదితర అంశాలపై ఉన్న అనుభవాన్ని రాష్ట్ర కమిటీలో ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో కుమారస్వామిని స్టేట్ జనరల్ సెక్రటరీ గా నియమించినట్లు ఆయన తెలిపారు. తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటీలోకి తీసుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షుడు కోటగిరి చంద్రశేఖర్ గౌడ్ గారికి, రాష్ట్ర కమిటీకి, సహకరించిన ప్రతి ఒక్కరికి దొనికెన కృతజ్ఞతలు తెలిపారు.ఈ పదోన్నతితో తన బాధ్యత మరింత పెరిగిందని, ముందు ముందు కూడా మరింత కృషి చేసి, సమాజంలోని అన్ని వర్గాలు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, వ్యాపార వాణిజ్య సంస్థలు, స్వచ్ఛంద, సేవా సంస్థలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు, అధికారులు, అనధికారులు, ఉద్యోగస్తులు, సంఘటిత, అసంఘటిత కార్మికులు తదితరుల సహకారంతో సమితిని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసి, ప్రతి సామాన్య , సాధారణ పౌరుని దగ్గరకు తీసుకెళ్ళి, బాలల హక్కులను పరిరక్షించడంలో వెనుకడుగు వేయకుండా, నా శాయశక్తులా ప్రయత్నిస్తానని కుమారస్వామి అభిప్రాయ పడ్డారు.



## తప్పిపోయిన బాలిక తల్లిదండ్రులకు అప్పగింత

**సుబేదారి పోలీసులకు తల్లిదండ్రుల కృతజ్ఞతలు**

హనుమకొండ, వాయిస్ టుడే: తప్పిపోయిన బాలికను తిరిగి తల్లిదండ్రులకు అప్పగించిన ఘటన శుక్రవారం హనుమకొండలో జరిగింది. సుబేదారి ఇన్‌స్పెక్టర్ యం.రంజిత్ కుమార్ తెలిపిన వివరాలప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా తాడిచర్ల మండలం కి చెందిన ఉల్లిగంటి. సంపత్ కుమార్తె అయిన శ్రీ నిత్య (9) హనుమకొండ హంటర్ రోడ్ లో గల TGSURS సోషల్ వెల్ఫేర్ లో 5వ తరగతి చదువుతుంది. శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో హాస్టల్లో నుండి శ్రీ నిత్య అకస్మాత్తుగా బయటికి వెళ్లిపోయింది. హాస్టల్ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న బైరి ఉమా విద్యార్థిని శ్రీ నిత్య హాస్టల్ లో కనిపించడం లేదని తెలిసి ఎంత వెతికిన కనిపించకపోగా వెంటనే సుబేదారి పోలీసులను ఆశ్రయించగా ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ తన సిబ్బందితో కలిసి చుట్టుపక్కల సిసి కెమెరాలు పరిశీలించగా తప్పిపోయిన శ్రీ నిత్య పద్మాక్షమ్మ గుట్ట దగ్గర ఉందని గుర్తించిన పోలీసులు వెంటనే బాలికను పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి శ్రీ నిత్య తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా శ్రీ నిత్య తల్లిదండ్రులు, హాస్టల్ సిబ్బంది సుబేదారి ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.




## మెడికల్ విభాగంలో ఫోరెన్సిక్, పాథాలజీ వైద్యులు కీలక పాత్ర

**వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య**

**ఫోరెన్సిక్ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ**

హనుమకొండ, వాయిస్ టుడే: మెడికల్ విభాగంలో ఫోరెన్సిక్, పాథాలజీ వైద్యులు కీలక పాత్ర పోషిస్తారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. కాకతీయ మెడికల్ కాలేజీలో ఫోరెన్సిక్ అండ్ టాక్సికాలజీ వైద్యుల రాష్ట్రస్థాయి రెండు రోజుల సదస్సుకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కావ్య మాట్లాడుతూ నేర విచారణలో ఫోరెన్సిక్ ఆధారాల ప్రధానమని తెలిపారు. వైద్యపరమైన ఆధారాలను విశ్లేషించడంతో పాటు న్యాయ ప్రక్రియలో ఫోరెన్సిక్ వైద్యులు సహాయం చేస్తారని పేర్కొన్నారు. అనుమానాస్పద మరణాలు, హత్యలు, ప్రమాదాలు, ఆత్మహత్యల వంటి సందర్భాల్లో ఫోరెన్సిక్ వైద్యులు పాత్ర గొప్పదని అన్నారు. ఫోరెన్సిక్ వైద్యుల సమస్యలను పార్లమెంట్ వేదికగా పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రతి ఏడాది ఫోరెన్సిక్ స్టేట్ కాన్ఫరెన్స్ నిర్వహించాలని తద్వారా ఏమైనా సమస్యలు ఉంటే త్వరగా పరిష్కరించుకోవచ్చని ఎంపీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మల గీతాంబ, కేఎంసీ ప్రిన్సిపాల్ సంధ్య , ఫోరెన్సిక్ వైద్యుల రాష్ట్ర అధ్యక్షులు అభిజిత్ సుబేదా, ఉస్మానియా వైద్యకళాశాల హెచ్.ఓ.డి శ్రీధరాచారి, గాంధీ వైద్యకళాశాల హెచ్.ఓ.డి కృపా సింగ్, ఫోరెన్సిక్ వైద్యులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ఉత్తమ నర్సింగ్ ఆఫీసర్‌గా రుద్రగౌని రాజలక్ష్మి



ఖమ్మం జిల్లా జూలై 11 వాయిస్ టుడే : నేలకొండపల్లి మండలంలోని బోదుల బండ ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ముదిగొండ మండలానికి చెందిన రుద్రగౌని రాజలక్ష్మికి జిల్లా ఉత్తమ నర్సింగ్ ఆఫీసర్‌గా గుర్తింపు లభించింది.యోగా మరియు వెల్నెస్‌ను సమాజంలో ప్రోత్సహించడంలో ఆమె చూపిన అంకితభావం, నైపుణ్యం, సేవాపరతకు గుర్తింపుగా ఖమ్మం జిల్లా వైద్యాధికారి డా. బి. కళావతి భాయ్ చేతుల మీదుగా ఆమెకు ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సహచర సిబ్బంది ఆమెను అభినందించారు.సామాజిక ఆరోగ్యంతోపాటు, ప్రాథమిక వైద్య సేవల్లో నాణ్యతకు రాజలక్ష్మి అందిస్తున్న సేవలు ప్రేరణగా నిలుస్తున్నాయని అధికారులు ప్రశంసించారు.

## ఇందిరా మహిళా శక్తి పథకంపై సాంస్కృతిక సారధుల ఆటపాట



ముదిగొండ మండలం జూలై 11 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, ఖమ్మం జిల్లా కలెక్టర్ సారథ్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ఇందిరా మహిళా శక్తి పథకంపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కళాజాత కార్యక్రమం జిల్లాలోని ముదిగొండ మండలం సువర్ణాపురం గ్రామంలో నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు స్వయం శక్తి సంఘాలుగా ఎదిగి మహిళా సాధికారతను పెంపొందించాలనే భావనతో మహిళలకు ఈ పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులను, ఇసుక ర్యాంపులను, పెట్రోలు బంకులను స్వయం సహాయక సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా ఎదగటం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాలుగా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. మహిళలు సమాజంలో ఎక్కడ ఆర్థికంగా ఎదుగుతారో అక్కడ గౌరవంగా తల ఎత్తుకొని బ్రతకటానికి వీలుంటుందని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తమ ఆటపాట మాట ద్వారా మహిళలను చైతన్య పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సారధి కళాకారులు నలగాటి సుధాకర్ రావు, పరకాల అజయ్, పీడియాల లక్ష్మణ్, కొమ్ము రమేష్, మాచర్ల కృష్ణ, కొండ్రు జ్యోతి అదేవిధంగా మండల సమాఖ్య సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ కల్పన, కమ్యూనిటీ కోఆర్డినేటర్ హరికృష్ణ, గ్రామ దీపిక ఉమ, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు సరిత, కమిటీ సభ్యులు, గ్రామ సమాఖ్య ఆర్జీబి సంఘ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## జవహర్ బాల్ మంచ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విద్య శాఖ కమిషన్ మరియు బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కు వినతి

కూకట్ పల్లి, జులై 11(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన, ప్రజాభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలో నలుమూలలా పేరుకుపోయిన డ్రగ్ మాఫియాను కూకటివేళ్లతో పెకిలించి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేసే దాంట్లో భాగంగా రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను సభ్యులుగా చేస్తూ ప్రహరీ క్లబ్ ను కచ్చితంగా ఏర్పాటు చేయాలని 2024 జూలై నెలలో ప్రభుత్వం ఉత్తర్వులను ఆదేశించడం జరిగింది. ఈ విద్యా సంవత్సరంలో భాగంగా ప్రతి పాఠశాలలో కూడా ఖచ్చితంగా ప్రహరీ క్లబ్లను ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర జవహర్ బాల్ మంచ్ చైర్మన్ మామిడి రిషికేశ్ రెడ్డి మరియు రాష్ట్ర కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యా కమిషన్ మెంబర్ ప్రొఫెసర్ పి ల్ విశ్వేశ్వరరావు కు, బాలల హక్కుల పరిరక్షణా కమీషను మెంబర్లు బి. వచన్ కుమార్, ఎం. చందన, కె. వందన గౌడ్, ప్రేమలత అగర్వాల్ కు కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాల ప్రైవేట్ పాఠశాల నందు కచ్చితంగా రాష్ట్ర ఆదేశాలనుసారంగా ప్రహరీ క్లబ్లను ఏర్పాటు చేసి రాష్ట్రంలో డ్రగ్ రూపుమాపడంలో రాష్ట్ర అధికారులు విద్యాశాఖ అధికారులు ముందుండి భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో తమ వంతు పాత్రను పోషించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ్ సభ్యులు %లా% ఎల్. ప్రవీణ్ కుమార్, ఎన్. సాయి కృష్ణ, వి. సంతోష్, జి.జనీష్, మైతి, పూజ పాల్గొన్నారు.



## హెచ్ ఎం డి ఏ నిధులతో మంజూరైన రెండవ విడత అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ప్రారంభించిన భువనగిరి ఎంపీ ఎమ్మెల్యే

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణంలోని 10,26వ వార్డులో హెచ్ ఎం డి ఏ నిధులతో మంజూరైన రెండవ విడత అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి లు శంకుస్థాపన చేశారు. వారికి స్వాగతం పలికిన స్థానిక మాజీ వార్డ్ కౌన్సిలర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ కోటి 50 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేయడానికి నిధులను మంజూరు చేయడానికి వారికి వార్డు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఇంకా వార్డులో కొన్ని అభివృద్ధి పనులను హౌసింగ్ బోర్డ్ కమ్యూనిటీ హాల్ చుట్టూ గ్రిల్స్ అమర్చాలని మూడు షెడ్డుల వద్ద బస్తీ దవాఖాన మినీ ఫంక్షన్ హాల్ మహిళా భవనం కట్టడానికి కావలసిన నిధులను మంజూరు చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి భువనగిరి పార్లమెంట్ సభ్య లు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు మాజీ కౌన్సిలర్ ఈరపాక నరసింహ వార్డ్ అధ్యక్షులు మొహమ్మద్ అమానుతుల్లా డి రాములు ఆదినారాయణ మెరుగు రామ్మోహన్ ఎండి ఇలియాస్ బింగి బిక్షపతి యాదిరెడ్డి బింగి నరేష్ నరసింహారావు అరాల శేఖర్ రెడ్డి అశోక్ రెడ్డి రత్న రాజశేఖర్ బింగి భాస్కర్ శేఖర్ ఇమ్రాన్ మహిళలు 10 26వ వార్డు ఆర్పీలు కవిత వార్డు మహిళలు మున్సిపల్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలకు సీసీ కెమెరాల బహుకరణ

తొర్రూరు, జులై 11 వాయిస్ టుడే : ఊరి బడికి ఉపకారం అందించి స్థానికుడు ప్రభుత్వ పాఠశాలపై ప్రేమను చాటుకున్నారు. మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన దీకొండ శ్రీనివాస్ (శ్రీ లక్ష్మీ టెంట్ హౌస్) స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు రూ. 20 వేల విలువచేసే సీసీ కెమెరాలను కొనుగోలు చేసి పాఠశాలకు అందించారు. శుక్రవారం ఎం ఈ ఓ మహంకాళి బుచ్చయ్య, పాఠశాల హెచ్ఎం శ్రీనుబాబు కు అందజేశారు.

ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవడం స్థానికుల బాధ్యత అని, పాఠశాలకు ఆగంతకులు ఎవరు వచ్చినా, పాఠశాలకు ఎలాంటి నష్టం జరిగినా తెలుసుకునేందుకు సీసీ కెమెరాలు దోహదపడతాయన్నారు. దానిలో భాగంగా పాఠశాలకు సీసీ కెమెరాలు అవసరమని భావించి దీకొండ శ్రీను సౌకర్యాన్ని పాఠశాలకు సమకూర్చారని తెలిపారు. పాఠశాలకు సీసీ కెమెరాలు అందించి శ్రీను పాఠశాలపై ప్రేమను చాటుకున్నారని, దాతలు ఇదే విధంగా స్పందిస్తే ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఉమాదేవి, గ్రామ పెద్దలు అనపురం వెంకన్న గౌడ్, దొడ్డ శ్రీనివాస్, కొమ్ము ప్రభాకర్, ఎద్దు మల్లేష్, దీకొండ ఎల్లాగౌడ్, పల్లె మహేష్ లు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 12 జులై 2025




## అప్పుడు ఆందోళన చేశాం.. ఇప్పుడు అభివృద్ధి చేస్తున్నాం

**640 డబుల్ బెడ్రూం ఇండ్లను త్వరలో పూర్తి చేసి లాటరీ పద్ధతిలో లబ్ధిదారులకు కేటాయిస్తాం**

**కవ్వంపల్లి,మేడిపల్లి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు ఆరోపణలు చేస్తున్నారు**

**ఎమ్మెల్యే గంగుల మరియు బిఆర్ఎస్ మాజీ శాసనసభ్యుల మాటలను ఖండించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి**

కరీంనగర్, జూలై 11(వాయిస్ టుడే): ఆనాడు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీగా ఆందోళన చేశాం ఈనాడు అధికార కాంగ్రెస్ ప్రభుత్వంగా అభివృద్ధి చేస్తున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మరియు మాజీ శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా అభివృద్ధిపై ఓర్వలేక అనవసర ఆరోపణలు చేస్తున్నారని వాళ్ల పాలనలో అద్భుతాలు సృష్టిస్తే ఇప్పుడు అవన్నీ ఆగిపోయినట్టు మాట్లాడడం విడ్డూరంగా ఉందని పదేళ్లలో ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేసి మేడిగడ్డ ప్రాజెక్టు కట్టిన తొమ్మిది నెలల్లోనే కూలిపోయినట్టు వీళ్లు చేసిన అభివృద్ధి పనులు అదే విధంగా ఉన్నాయని నరేందర్ రెడ్డి విమర్శించారు.కరీంనగర్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ అధికారులు పూర్తి చేశారని అందులో అర్హులైన బిఆర్ఎస్,బిజెపి కార్యకర్తలతో పాటు అన్ని పార్టీల వాళ్లు ఉన్నారని టెక్నికల్ గా ఇందిరమ్మ కమిటీ నియామకం కొంత ఆలస్యం అయిందని త్వరలో అందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని నరేందర్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నట్టు గతంలో చింతకుంట లోని 640 డబుల్ బెడ్రూం ఇండ్ల విషయంలో ఆందోళన చేసింది వాస్తవమేనని పది సంవత్సరాలలో వాళ్ళు కట్టింది అవి మాత్రమే అని వాటిని కూడా పూర్తి చేసి ఇవ్వలేకపోయారని కాంగ్రెస్ ప్రభుత్వంలో సంవత్సరానికి 3500 చొప్పున అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఆ 640 డబుల్ బెడ్రూం ఇండ్లను కూడా త్వరలో పూర్తి చేసి లాటరీ పద్ధతిలో లబ్ధిదారులకు అందజేస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే ముందు ప్రజలను మభ్య పెట్టేందుకు అక్కడక్కడ గుంతలు ఉన్న రోడ్లను కూడా తవ్వి పనులు ప్రారంభించినట్టు చూపించి ఓట్లు దండుకున్నారని అవన్నీ ఒకేసారి పూర్తి చేయాలని ఇప్పుడు డిమాండ్ చేస్తున్నారని నరేందర్ రెడ్డి ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి విషయంలో రాజీపడకుండా ముందుకు వెళుతుందని తప్పకుండా అవి కూడా పూర్తి చేయడానికి కృషి చేస్తుందని అన్నారు.పాత మున్సిపల్ గెస్ట్ హౌజ్ ఏరియాలో నిర్మించిన బిల్డింగ్ పూర్తి చేయకపోవడం వల్ల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని పూర్తి చేయాలని ఆనాడు ఆందోళన చేస్తే ఆనాటి పాలకులు పట్టించుకోలేదని దాన్ని అందుబాటులోకి తేవడం కోసం 78 లక్షలతో త్వరలో పనులు ప్రారంభించబోతున్నామని నరేందర్ రెడ్డి తెలిపారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన జేబులో ఇవ్వనప్పుడు సైకిళ్ల పంపిణీ మోదీ బర్త్ డే గిఫ్ట్ ఎలా అవుతుందని ఒకేసారి రెండు వేల సైకిళ్లు ఇవ్వడం వల్ల పిల్లలు ఆ సైకిళ్లు తీసుకెళ్లడానికి ఇబ్బందులు పడ్డారని సిక్ వాడి దగ్గర ఒక అబ్బాయి అదుపు తప్పి పడిపోవడం వల్ల ఆసుపత్రిలో చేర్పించి తల్లిదండ్రులు చికిత్స అందించారని నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,దన్న సింగ్,దండి రవీందర్,ఆస్తాపురం రమేష్,కుర్ర పోచయ్య,అనిల్ కుమార్,సుదర్శన్,జొన్నల రమేష్, మాసూమ్ ఖాన్,అంజయ్య,రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



మానకొండుర్, జూలై 11(వాయిస్ టుడే): పచ్చదనంతోనే పర్యావరణాన్ని పరిరక్షించడం సాధ్యపడుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలోని ట్యాంక్ బండ్(చెరువు గట్టు), మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తనాజీ వాకడేతో కలిసి ఆయన మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రోజురోజుకు కాలుష్యం పెరిగిపోతున్నదని, దీని ప్రభావం ప్రజల ఆరోగ్యంపై పడకుండా విరివిగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. పచ్చదనాన్ని పెంచడం ద్వారానే కాలుష్యాన్ని నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.ప్రకృతి రక్షణతోనే మానవాళికి మనుగడ అని, వీటి పరిరక్షణ ప్రజల జీవన విధానం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్,అటవీశాఖ రేంజర్ బుర్ర లత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి,ఎంపీవో శ్రీధర్, ఉప తహసీల్దార్ టి.సమ్మయ్య, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ ప్రీతి,మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి నరేశ్, బండి మల్లేశం, రేమిడి తిరుపతి, కోండ్ర సురేష్, ఎండీ ఇర్ఫాన్, మదుపు ప్రేమ్ కుమార్, చెలిగంటి సంపత్, కనకం కుమార్, సాయిరి దేవయ్య, కానిగంటి మల్లికార్జున్ పాల్గొన్నారు.

# కదం తొక్కిన కార్మిక లోకం

**గ్రానైట్ పరిశ్రమలో పెంచిన చార్జీలు తగ్గించాలని యాజమాన్యంతో కలిసి ర్యాలీ**



కరీంనగర్, జూలై 11(వాయిస్ టుడే): రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రాయల్టీ మరియు డిఏంఎఫ్ రేటు పెంపుపై నిరసిస్తూ ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని గ్రానైట్ మైనింగ్ పరిశ్రమను రక్షించడానికి విధాన సంస్కరణలు మరియు ఉపశమన చర్యలు తీసుకోవాలని కోరుతూ కరీంనగర్ జిల్లా గ్రానైట్ క్వారీ యజమానుల సంఘం స్థానిక పద్మనగర్ నుండి కలక్టరేట్ వరకు ఉద్యోగులు, కార్మికులతో కలిసి ర్యాలీగా వెళ్లి అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ 08.07.2025 తేదీ జీవో నం.14 మరియు16 ద్వారా రాయల్టీ మరియు డిఏంఎఫ్ రేట్ల సవరణకు ప్రభుత్వం జోక్యం చేసుకుని పరిశ్రమలో పని చేస్తున్న వేల కుటుంబాలకు ఉపశనం కలిగించాలని కోరారు. పైన పేర్కొన్న జీవోల ప్రకారం,తాజా సవరణ ఫలితంగా క్యూబిక్ మీటర్‌కు దాదాపు ?1,435 నికరంగా పెరిగింది,ఇది మునుపటి రేట్ల కంటే దాదాపు 30 శాతం పెరుగుదల. 2022లో చివరి ప్రధాన సవరణ ప్రకారం ఇప్పటికే రాయల్టీలో 40శాతంకి సమానమైన పర్మిట్ ఫీజును ప్రవేశపెట్టడంతో పాటు రాయల్టీలో 30శాతం పెరుగుదల విధించినప్పటికీ,దాదాపు 88శాతం మొత్తం పెరుగుదలకు దారితీసింది. ఈ ఛార్జీలపై 18 శాతం జీఎస్టీ కూడా విధించడంతో, క్వారీ కార్యకలాపాలపై మొత్తం వ్యయ భారం 2022 ముందు స్థాయిల నుండి రెట్టింపు కంటే ఎక్కువగా ఉంది.పరిశ్రమ ఆందోళనకు ప్రతిస్పందనగా, ప్రభుత్వం ఒక ప్రత్యేక జీవోను జారీ చేసింది. 2023 నంబర్ 4 జనవరి 2025 వరకు చెల్లుబాటు అయ్యే రెండేళ్ల కాలానికి ఉపశమనం అందిస్తుంది. అయితే, జీఓ గడువు ముగిసిన 6 నెలల లోపు, తాజా సవరణ అమలులోకి వచ్చింది. దీనివల్ల క్యూబిక్ మీటర్‌కు రూ. 1435/- అదనపు భారం పడుతోంది, ఇది మునుపటి రేట్ల కంటే 30శాతం ఎక్కువ.ప్రస్తుతం, రాయల్టీ మరియు రవాణా ఖర్చులు కలిసి మా అమ్మకపు ధరలో దాదాపు 65శాతం వాటా కలిగి ఉన్నాయి, దీనివల్ల కనీస మార్జిన్లు మిగిలి ఉన్నాయి మరియు తరచుగా కార్యాచరణ నష్టాలు సంభవిస్తున్నాయి. ఇది చాలా యూనిట్లను మూసివేత వైపు నెట్టివేసింది మరియు అనిశ్చితి మరియు బాధ వాతావరణాన్ని సృష్టించింది.కరీంనగర్ జిల్లాలో గ్రానైట్ క్వారీయింగ్ పరిశ్రమ ఒక ప్రధాన జీవనాధారం, ఇది వేలాది మంది కార్మికులు మరియు వారి కుటుంబాలతో పాటు రవాణాదారులు, కాంట్రాక్టర్లు మరియు అనేక అనుబంధ సేవా ప్రదాతలకు మద్దతు ఇస్తుంది. ఇటీవలి విధాన మార్పులు, పునఃపరిశీలించకపోతే, విస్తృత ఆర్థిక ఇబ్బందులు, ఉపాధి కోల్పోవడం మరియు గ్రామీణ ప్రాంతాల నుండి వలసలకు దారి తీస్తుంది. పైన పేర్కొన్న విషయాలను దృష్టిలో ఉంచుకుని,పైన పేర్కొన్న ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అందించిన ఉపశమన చర్యలను మరో రెండు సంవత్సరాల పాటు పొడిగించాలని మేము అభ్యర్థిస్తున్నాము అన్నారు. ఆర్థిక మరియు లాజిస్టికల్ ఇబ్బందులను ఎదుర్కొంటున్న లీజుదారులకు ఇది మద్దతు ఇస్తుంది. దాఖలు చేసిన పునరుద్ధరణ దరఖాస్తులను కూడా ఈ పొడిగింపు పరిధిలోకి చేర్చాలని మేము అభ్యర్థిస్తున్నాము అన్నారు .ప్రస్తుతం సీగ్నియోరేజ్ ఫీజులో 40 శాతం విధించబడుతున్న పర్మిట్ ఫీజును పూర్తిగా తొలగించాలని మేము అభ్యర్థిస్తున్నాము.ఈ రుసుము అనవసరమైన ఆర్థిక భారాన్ని సృష్టిస్తుంది మరియు పొరుగు రాష్ట్రాలలో ఆచరణలో లేదు, ఇది మా పరిశ్రమను పోటీతత్వ ప్రతికూలతలో ఉంచుతుంది.ప్రస్తుతం ఉన్న ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా, పరిశ్రమ స్థిరీకరించడానికి మరియు ఆర్థిక స్థిరత్వాన్ని తిరిగి పొందడానికి రాయల్టీ/సీగ్నియోరేజ్ రుసుములలో 40 శాతం తగ్గింపును మేము అభ్యర్థిస్తున్నాము.డిఏంఎఫ్ ఛార్జీలను 30శాతం నుండి 10 శాతంకి తగ్గించడం, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, కర్ణాటక వంటి రాష్ట్రాలు డిఏంఎఫ్ సహకారాలను 10శాతంకి పరిమితం చేసిన విధంగా, డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ సహకారాన్ని ప్రస్తుత 20 శాతం నుండి 10శాతంకి సవరించాలని మేము అభ్యర్థిస్తున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రానైట్ క్వారీ యాజమాన్యాలు, గ్రానైట్ పోలిషింగ్ యాజమాన్యాలు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# మానకొండూర్ వ్యవసాయ మార్కెట్‌కు మహర్దశ

**రూ.161 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు అనుమతి**



మానకొండుర్,జూలై 11(వాయిస్ టుడే): మానకొండూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ 161.00 లక్షల రూపాయల పరిమితితో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు పరిపాలనాపరమైన అనుమతి లభించింది. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకుల ప్రతిపాదన మేరకు ప్రభుత్వం పరిశీలించిన అనంతరం ఈ అనుమతి ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నిధులు 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద లభ్యమయ్యే నిధుల నుండి ఖర్చు చేయనున్నారు.ఈ నిధుల నుంచి రూ.65.00 లక్షలలో మార్కెట్ కమిటీ పరిధిలోని రంగంపేట నాబార్డ్ గోదాం వద్ద కాంపౌండ్ వాల్ నిర్మాణం,రూ.96.00 లక్షలతో రంగంపేట నాబార్డ్ గోదాం చుట్టూ సీసీ రోడ్లు నిర్మాణం పనులు చేపట్టనున్నారు.ఈ పనులన్నింటికీ సత్వరం చేపట్టేలా తగు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో 161 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం పాలనాపరమైన అనుమతి మంజూరు చేయడం పై ఆ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి తోపాటు డైరెక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు విశేషంగా కృషి చేసిన మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు,రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# టీటీడీలో అన్యమతస్తులకు ఉద్యోగాలెలా ఇస్తారు?

**టీటీడీలో వెయ్యి మంది అన్యమతస్తులు ఉద్యోగాలు చేస్తుంటే ఏం చేస్తున్నారు?**

**మసీదు, చర్చిలల్లో హిందువులకు ఉద్యోగాలిస్తారా?**

**కరీంనగర్ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని వెంటనే నిర్మించాలి**

**ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి**

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్**

**కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బండి సంజయ్**

**బండికి బర్త్ డే శుభాకాంక్షలు తెలిపిన ఉపరాష్ట్రపతి, అమిత్ షా, సీఎం పలువురు ప్రముఖులు**



కరీంనగర్, జూలై 11(వాయిస్ టుడే): తిరుమల తిరుపతి దేవస్థానంలో వెయ్యి మందికిపైగా అన్యమతస్తులకు ఏ విధంగా ఉద్యోగాలిచ్చారని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మసీదులు, చర్చిల్లో బొట్టుపెట్టుకునే హిందువులకు ఉద్యోగాలిస్తారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆ అనవాయితీని ఎందుకు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే వాళ్లను ఉద్యోగాలనుండి తొలగించాలని డిమాండ్ చేశారు. పుట్టిన రోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు వచ్చిన బండి సంజయ్ కుమార్ శ్రీవారిని దర్శించుకున్నారు.బండి సంజయ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఉపరాష్ట్రపతి జగదీశ్ ధన్కడ్, హెూంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతూ సందేశం పంపారు. అమిత్ షా కొద్దిసేపటి క్రితం బండి సంజయ్ కు ఫోన్ చేసి బర్త్ డే విషేశ్ తెలిపారు. మరోవైపు శ్రీవారిని దర్శించుకున్న అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ జన్మదినం సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలి. ప్రశాంత వాతావరణంలో జీవించాలి. ఈ దేశం కోసం, సనాతన ధర్మ రక్షణ కోసం కలిసికట్టుగా ఉంటూ చేదోడు వాదోడుగా ఉండాలి. శక్తివంతమైన భారత్ నిర్మాణం కోసం, దేశాభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం అహర్నిశలు పనిచేస్తున్న ప్రధాని మోదీకి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించేలా శక్తి సామర్థ్యాలు కల్పించాలని స్వామి వారిని వేడుకున్నా అన్నారు.తెలుగు రాష్ట్రాల్లో కనీసం ధూపదీప నైవేద్యాలకు నోచుకోని దేవాలయాలను,అభివృద్ధికి నోచుకోని పురాతన దేవాలయాలను గుర్తించి టీటీడీ నిధులను కేటాయించి యుద్ధ ప్రాతిపదికన ప్రణాళిక రూపొందించి అభివృద్ధి చేయాలని కోరుతున్నా. కరీంనగర్ లో వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. వెంటనే నిర్మించాలి. ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయాలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి. హిందువుల ఆస్తి తిరుమల. విదేశీయులు, అన్యమతస్తులు స్వామివారిని దర్శించుకోవాలంటే డిక్లరేషన్ తప్పనిసరి. దురదృష్టమేమిటంటే టీటీడీలో వెయ్యి మందికిపైగా ఇతర మతస్తులు ఉద్యోగాలు చేస్తున్నారు. వారికి హిందు మతంపై, దేవుడిపై నమ్మకం లేదు. అట్లాంటోళ్లకు ఉద్యోగాలివ్వమేంటి? వాళ్లను కొనసాగించడమేంటి? ఇట్లాంటి పద్దతి మంచిది కాదు. ఇతర మతస్తులు టీటీడీలో పనిచేస్తున్నందున ఆచార వ్యవహారాల్లో తేడా వస్తోంది. స్వామివారిపై నమ్మకంలేని వ్యక్తులకు జీతాలిచ్చి ఎందుకు పోషిస్తున్నారు. హిందువులంతా దీనిని వ్యతిరేకిస్తున్నారు.ఎప్పుడో వాళ్లను నియమించారని చెప్పి తప్పించుకోవడం సరికాదు. తక్షణమే వాళ్లను తొలగించాలి. సనాతన ధర్మానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న వాళ్లను కొనసాగించడం కరెక్ట్ కాదు. ఓటు బ్యాంకు రాజకీయాలు సరికాదు. ఇది హిందువుల ఆస్తి.నేనడుగుతున్నా మసీదులు, చర్చిల్లో బొట్టుపెట్టుకుని హిందువులు వెళితే ఉద్యోగాలిస్తారా? ఇవ్వరు కదా? అట్లాంటప్పుడు టీటీడీలో అన్యమతస్తులకు ఉద్యోగాలెలా ఇస్తారు?ప్రభుత్వాలు,పాలకులు మారినా ఇంకా ఈ ఆనవాయితీని కొనసాగించడం మంచి పద్ధతి కాదు. తక్షణమే వాళ్లను తొలగించాలని కోరుతున్నా అన్నారు.

# అంబరాన్నంటిన కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుక సంబరాలు

జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిగిన బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలు

క్షేత్రస్థాయిలో దిగ్విజయనేత బండి సంజయ్.

కార్పొరేటర్ నుండి ఎంపీ , కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన బండి సంజయ్ తీరు కార్యకర్తలకు ఆదర్శం, స్ఫూర్తిదాయకం.

నేడుబిజెపి కీలక నేతల్లో బండి సంజయ్ ఒకరు.

**బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడికృష్ణారెడ్డి**



కరీంనగర్, జూలై 11(వాయిస్ టుడే): కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుక సంబరాలు అంబరాన్నంటాయి. బండి సంజయ్ కుమార్ పుట్టినరోజును పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బిజెపి శ్రేణులు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అన్న దాన కార్యక్రమాలు, అల్పాహారం, కేక్ కటింగ్, స్వీట్లు, మొక్కల పంపిణీ ల తో పాటు పలు సేవా కార్యక్రమాలను భారీ ఎత్తున చేపట్టారు. బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో బండి సంజయ్ జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, స్వీట్లు, పూల మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ క్షేత్రస్థాయిలో దిగ్విజయనేత అని కొనియాడారు. కార్పొరేటర్ నుండి ఎంపీ, కేంద్రమంత్రి స్థాయికి బండి సంజయ్ ఎదిగిన తీరు కార్యకర్తలకు ఆదర్శం, స్ఫూర్తిదాయకమన్నారు.సరస్వతీ శిశు మందిరం లో విద్యనభ్యసించి న బండి సంజయ్ కుమార్ ఆర్ఎస్ఎస్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారని అన్నారు. ఆర్ఎస్ఎస్ లో ఘటన్ నాయక్ గా, ముఖ్య శిక్షక్ గా ప్రాథమిక విద్యా స్థాయిలోనే బండి సంజయ్ పని చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లో, బిజెపి కరీంనగర్ పట్టణ ఉపాధ్యక్షుడిగా,అధ్యక్షులుగా, జిల్లా , రాష్ట్ర కార్యవర్గాల్లో వివిధ హోదాల్లో బిజెపిలో ఆయన బాధ్యతలు నిర్వర్తించారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ కేరళ, తమిళనాడు రాష్ట్రాల ఇన్చార్జిగాను ఆయన పని చేశారని, ఎల్కే అద్వానీ చేపట్టిన రథయాత్రలోనూ బండి సంజయ్ కుమార్ భాగం పంచుకున్నారని , 35 రోజులపాటు దేశవ్యాప్తంగా జరిగిన ప్రచారంలో పాల్గొన్నారని తెలిపారు. 1994- 2003 మధ్యకాలంలో బండి సంజయ్ కుమార్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ గా పని చేశారన్నారు. 2005లో కరీంనగర్ 48వ డివిజన్ నుండి కార్పొరేటర్ గా బండి సంజయ్ విజయం సాధించారని, వరుసగా మూడుసార్లు ఆయన కార్పొరేటర్ గా గెలుపొందారన్నారు. 2019 లో కరీంనగర్ పార్లమెంటు సభ్యులుగా ఎన్నికయ్యారని తెలిపారు. అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్ కుమార్ పార్టీని బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన సారాధ్యంలో బిజెపి రాష్ట్రంలో పుంజుకుందన్నారు. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో తెలంగాణ వ్యాప్తంగా బండి సంజయ్ కుమార్ చేపట్టిన పాదయాత్రతో బిజెపి గ్రామ గ్రామానికి చేరిందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజా సంగ్రామ యాత్ర ద్వారా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై, వారి కష్ట సుఖాలు తెలుసుకుంటూ, అధికార పార్టీపై తీవ్రస్థాయిలో బండి సంజయ్ కుమార్ విరుచుకపడ్డారని తెలిపారు. బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో రాష్ట్రంలో జరిగిన దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికలు జిహెచ్ఎంసి ఎన్నికలు చరిత్ర సృష్టించాయన్నారు. బండి సంజయ్ దిశా నిర్దేశంలో రాష్ట్రంలో బిజెపి గ్రాఫ్ పెరిగిందన్నారు. అనంతరం బండి సంజయ్ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారని తెలిపారు. కరీంనగర్ చరిత్రలోనే భారీ మెజారిటీతో రెండోసారి బండి సంజయ్ పార్లమెంట్ సభ్యునిగా గెలుపొంది, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టారని తెలిపారు. ప్రస్తుతం దేశ, రాష్ట్ర బిజెపి కీలక నేతల్లో బండి సంజయ్ ఒకరని చెప్పారు. ప్రధానంగా కరీంనగర్ పార్లమెంటు సర్వతో ముఖాభివృద్ధి కోసం బండి సంజయ్ కుమార్ అహర్నిశలు కృషి చేస్తున్నారని, రెండు టర్ములలో పార్లమెంటు పరిధిలో దాదాపు 20,000 కోట్ల అభివృద్ధి పనులు చేయించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. లోగడ బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా అనేక కార్యక్రమాలు చేపట్టారని , ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సదుపాయాల కల్పన కోసం కృషి చేశారని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా 20 వేల సైకిల్లు విద్యార్థిని విద్యార్థులకు అందించడం గొప్ప విషయమన్నారు.హుజురాబాద్ బిజెపి నేత నల్ల సుమన్ ఆధ్వర్యంలో 200 మందికి భోజనాన్ని అందించారు.

### బిజెపి ఎస్టి మోర్చా ఆధ్వర్యంలో

కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా నాయకులు గుగులోతు తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో ఘనంగా నిర్వహించారు.గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలతో మహిళల ఆటపాటలు చేపట్టి,కేక్ కటింగ్ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ నాయక్ పాల్గొన్నారు. కరీంనగర్ పట్టణం 7 వ డివిజన్ బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి డివిజన్లోని పోలింగ్ బూత్ లలో మొక్కలను నాటారు. అలాగే హౌసింగ్ బోర్డ్ లోని వీరబ్రహ్మేంద్ర వృద్ధుల అనాధాశ్రమంలో పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేసి,అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రముఖులు,పార్టీ నాయకులు , కార్యకర్తలు రంగనాయకుల శ్రీనివాస్, ఉస్కొ మల్ల సంజీవ్, బాసబత్ర మహేష్, సాయి, సాయికిరణ్, సతీష్, విజయ్, శ్రీరామ్ పాల్గొన్నారు.

### మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో

బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరీంనగర్లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల ఈద్గా వద్ద కేక్ కట్ చేసి,అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి సమీపర్వేజ్ , బషీరోద్దీన్,తాజ్, బల్వీర్ సింగ్ , సాబీర్, సయ్యద్ చిస్తీ,సమీ ఉల్లా అహ్మద్, సోనూ, ఫసి,ఆమీర్, మహిళా మోర్చా నాయకురాలు ఫిర్దోస్ పాల్గొన్నారు.

### బిజెపి నాయకురాలుతోట సునీత అనిల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు బట్టల పంపిణీ

కేంద్ర మంత్రివ బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవ వేడుకలు కరీంనగర్ ఈస్ట్ జోన్ బిజెపి నాయకురాలు తోట సునీత అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో బండి సంజయ్ కుమార్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి ,మారుతి నగర్ మున్సిపల్ కార్మికులకు బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిందం శ్రీలత, క్రాంతి, ప్రసాద్, వంశీ, అన్వేష్, సన్నీ, బంటి పాల్గొన్నారు.

### మొగ్దూంపూర్‌లో సైకిళ్ల పంపిణీ

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ రూరల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు సైకిళ్లను బిజెపి నేత బండి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు




కరీంనగర్ రూరల్, జూలై 11(వాయిస్ టుడే): కొత్తపల్లి రూరల్ బిజెపి మండల అధ్యక్షుడు కుంట తిరుపతి ఆధ్వర్యంలో ఎలగందుల గ్రామంలో నీ అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి, స్వీట్స్, పంపిణి చేసి మొక్కలు నాటడం జరిగింది ఈ సందర్భంగా,మండల అధ్యక్షులు కుంట తిరుపతి మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ ఒక సామాన్య కార్యకర్త నుండి జాతీయ స్థాయి నాయకునిగా మరియు కేంద్ర మంత్రిగా ఎదగడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు, అనేక రకాల ప్రజా ఉద్యమాలు చేసి కింది స్థాయి నుండి వచ్చిన నాయకుడు అని అన్నారు. అలాగే కార్పొరేటర్ స్థాయి నుండి కేంద్ర మంత్రివర్యులుగా ఎదిగిన అయన జీవితం, నేటి కార్యకర్తలకు, యువకులకు ఆదర్శమన్నారు, కష్టపడి పనిచేసే నిజాయితీ కలిగిన కార్యకర్తలకు కేవలం భారతీయ జనతా పార్టీలోనే గుర్తింపు ఉంటుందన్నారు, రాబోవు రోజుల్లో బండి సంజయ్ ఆ అమ్మవారి ఆశీస్సులతో మరింత ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేసారు, కార్యకర్తకు భరోసా కల్పించడంలో బండి సంజయ్ కుమార్ ముందుంటారన్నారు. అటు కేంద్రమంత్రిగా ఇటు కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా సక్రమంగా బాధ్యతను నిర్వహిస్తూ గొప్ప పేరు సంపాదించుకున్నారన్నారు. బండి సంజయ్ కుమార్ జన్మదిన పురస్కరించుకొని కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ స్కూల్లో చదువుతున్నటువంటి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 20 వేల సైకిళ్లను పంపిణీ చేయడం గొప్ప మనస్తత్వానికి నిదర్శనం అన్నారు. బండి సంజయ్ కుమార్ ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి కార్యకర్త పని చేస్తే కచ్చితంగా రానున్న కాలంలో అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని ఎలగందుల జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆనందం, పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులతో పాటు మాజీ మండల అధ్యక్షులు కడార్ల రతన్, జవ్వాజి రమేష్ కోమటిరెడ్డి అంజన్ కుమార్ బోనాల నరేష్ వేముల అనిల్ కుమార్ బైరెడ్డి వంశీ మెరుగు మల్లేశం గుడిసెల రంజిత్ ఎక్కడ సోమినేని కర్ణాకర్ కడారి శ్రీనివాస్ చిన్నబోయిన శ్రీనివాస్ అరె నరేష్ బోనాల అంజన్న నార్ల రాములు శ్రీరామ్ కొమురయ్య సందీప్ నాగరాజు సంపత్ చారి పాల్గొన్నారు




## సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన

**- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**

జమ్మికుంట జూలై 11 (వాయిస్ టుడే): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగివుండాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సంఘ సభ్యులకు సూచించారు. శుక్రవారం 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ అర్పిలు, సంఘ సభ్యులతో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే అనే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలన్నారు. టైర్ ల మధ్యలో, కొబ్బరి బొండాలలో, కూలర్ లలో నీరు నిల్వ ఉన్న చోట నీరును తొలగించి శుభ్ర పర్చాలని ఆయన అన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమలు వృద్ధి చెంది, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉందన్నారు. ఈ విషయంపై అర్పిలు విధిగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం రైల్వే స్టేషన్ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, సదానందం, సి.ఎల్.అర్పి మంజుల, శానిటరీ జవాన్లు, అర్పిలు, పలువురు పాల్గొన్నారు.




## మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**అందరూ ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి**

**గర్భిణీ, బాలింతలు అంగన్వాడీ సేవలు వినియోగించుకోవాలి**

**స్వయం సహాయక సభ్యులు ఓపెన్ స్కూల్లో చేరాలి**

**"శుక్రవారం సభ"లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, జూలై 11(వాయిస్ టుడే): మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆకుకూరలు, కూరగాయలు తృణధాన్యాలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కోతిరాంపూర్ అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ ఏర్పాటు చేశారు.ఈ సభకు హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని అన్నారు. సుమారు 50 వేల ఖరీదు చేసే "ఆరోగ్య మహిళ" ఉచిత వైద్య పరీక్షలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరు నెలలకు ఒకసారి చేయించుకోవాలని సూచించారు. దీనివల్ల అనేక వ్యాధులను ముందస్తుగా గుర్తించి ప్రాణాపాయం నుండి తప్పించవచ్చని తెలిపారు. ఆరోగ్య మహిళ పరీక్షల ద్వారా ఏడాది కాలంలో 13 మంది మహిళలకు క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలోనే గుర్తించడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా మహిళా గ్రూపు సభ్యులు తప్పనిసరిగా ఈ సేవలు వినియోగించుకొని ఇతర మహిళలకు అవగాహన కల్పించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీ, బాలింతలకు, పిల్లలకు అనేక సేవలు అందుతున్నాయని, ఆహారంతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్నారని, ఈ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు సంబంధించిన అన్ని మాత్రలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభిస్తాయని, ఖర్చు పెట్టి బయట కొనద్దని తెలిపారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలను సంప్రదించినా ఈ మాత్రలను ఉచితంగా అందిస్తారని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీలకు నాలుగు ఉచిత వైద్య పరీక్షలతో పాటు టీఫా స్కానింగ్ చేయిస్తున్నామని తెలిపారు. చదువు మధ్యలో ఆపేసిన స్వయం సహాయక సంఘాల సభ్యులు ఓపెన్ స్కూల్లో చేరి పదవ తరగతి, ఇంటర్ పూర్తి చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ జిల్లాలో ఏడాదికాలంగా నిర్వహిస్తున్న శుక్రవారం సభ ద్వారా అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుతున్నామని తెలిపారు. మహిళల%ఎబ% కుటుంబ, ఆరోగ్య తదితర సమస్యలు ఏమున్నా శుక్రవారం సభలో వెల్లడించవచ్చని అన్నారు. ప్రభుత్వ పథకాలు, ఆరోగ్య పరీక్షలు, ఆహార నియమాలు, పిల్లలు ఆరోగ్యం పై శుక్రవారం సభలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మెప్మా పీడీ వేణుమాధవ్ , సిడిపిఓ సబిత, వైద్యారోగ్య, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



## బీసీ బిల్లు రిజర్వేషన్ క్యాబినెట్ లో ఆమోదం పొందడం చారిత్రాత్మకం - ఒడితల ప్రణవ్

**ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ అమలు.**

**- హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పక్షాన ముఖ్యమంత్రి,మంత్రులకు కృతజ్ఞతలు**

ఇల్లందకుంట జూలై 11 (వాయిస్ టుడే): గురువారం జరిగిన తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో బీసీ బిల్లుకు 42 శాతం మద్దతుగా తీర్మానం చేయడాన్ని స్వాగతించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో బాణాసంచా కాలుస్తూ మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని,ఎన్నికల ముందు ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం అమలు చేస్తుందని,బీసీ అభివృద్ధికి,వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉందని అన్నారు. ఈ బిల్లుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్గానికి,ముక్యంగా బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీహరి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిర్ణయాల్లో రాజకీయ,విద్య,ఉద్యోగాల్లో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుతో బలహీన వర్గాలకు సామాజిక న్యాయం

**- పూదరి రేణుక శివకుమార్ గౌడ్**



జమ్మికుంట జూలై 11 (వాయిస్ టుడే): స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేణుక శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో బలహీన వర్గాలకు సామాజిక న్యాయం జరిగింది అని, తెలంగాణ బలహీన వర్గాల పక్షాన పొన్నం ప్రభాకర్ కి అభినందనలతో కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీల సామాజిక న్యాయానికి ఆది నుంచి పోరాడి 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్ల ఎన్నికల్లో అమలు అయ్యేలా క్యాబినెట్లో బీసీ శాఖ మంత్రిగా ముఖ్యపాత్ర వహించిన బలహీన వర్గాల బలమైన నాయకుడిగా పొన్నం ప్రభాకర్ పేరు చరిత్రలో నిలుస్తుంది అని, రాబోయే భవిష్యత్తులో బీసీ సామాజిక వర్గానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం శుభపరిణామం అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేస్తామని ఆ మాట నిలబెట్టుకొని ఈరోజు చరిత్రలో ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీ కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది అని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ శాసన సభ్యుడిగా, రాష్ట్ర బలహీన వర్గాల మంత్రిగా సామాజిక న్యాయ సూత్రాలను పాటిస్తూ పొన్నం ప్రభాకర్ బలహీన వర్గాల పోరాటాన్ని కోరికలను నెరవేర్చారు అని, పొన్నం ప్రభాకర్ కి ఉద్యమ అభినందనలతో తెలంగాణ బలహీన వర్గాలు ఎప్పటికీ రుణపడి ఉంటాయి అని అన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 12 జూలై 2025

# సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంచకుండా కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు : ప్రణవ్

- చెక్కులు ఇవ్వకుండా పేద ప్రజలను ఇబ్బంది పెట్టడం కేసీఆర్ శిష్యరికమా?
- చెక్కుల విషయంలో ఇతర నియోజకవర్గాల్లో రాని సమస్య కౌశిక్ రెడ్డికి ఎందుకు వస్తుంది.
- అర్హులైన వారికి దఫల వారిగా ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులకు అండగా ఉంటాం.
- 10 సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీ చేయలేని అభివృద్ధిని 15 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది.
- పదేళ్లలో ఒక్క ఇళ్ళు కూడా నియోజకవర్గంలో ఇవ్వకుండా ఇప్పుడు ధర్నాలా?
- సోషల్ మీడియా మీద ఉన్న ప్రేమ హుజురాబాద్ ప్రజల సమస్యలపై లేదు.
- నేర చరిత్ర కలిగిన వ్యక్తి కౌశిక్ రెడ్డి.
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి.క్యాడర్ కు ప్రణవ్ సూచన.



హుజురాబాద్ జూలై 11 (వాయిస్ టుడే): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలలలో చేసిన అభివృద్ధి బిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్నప్పటికీ చేయలేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో సుమారు 150 సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు, అందులో భాగంగా హుజురాబాద్ మండలంలో 16 లక్షలకు పైచిలుకు విలువగల 39 చెక్కులను పంపిణీ చేశామని,ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ క్యాబినెట్లో ఆమోదించామని హుజురాబాద్ నియోజకవర్గం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,కమలాపూర్ మండలంలో గడువు ముగిసిన కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తూ లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,గతంలో కూడా ఇదేవిధంగా గడువు ముగిసిన చెక్కులను మరల రీవాలిడేషన్ చేసి ఇచ్చారని,ఏడు నెలల క్రితం చెక్కులను ప్రభుత్వం అందిస్తే ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదని ఇదేనా కేసీఆర్ శిష్యరికం అని ప్రశ్నించారు. అంతలా ఇబ్బంది ఉంటే చెక్కులు పంచకుండా ఉంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేస్తారని అన్నారు.కళ్యాణ లక్ష్మి చెక్కుల విషయంలో అధికారులు వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి సోషల్ మీడియాలో రిల్స్ చేయడం మీద ఉన్న ప్రేమ ప్రజలపై లేదని అన్నారు.హుజురాబాద్ నియోజకవర్గంలో ఇప్పటికే 3500 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేశామని,దఫలవారీగా అందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా కేటాయిస్తామని,సాంకేతిక కారణాల వలన ఆగిన ఇళ్లను కూడా అందజేస్తామని,త్వరలో అసంపూర్తిగా నిర్మించి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు నిధులు కేటాయించి లబ్ధిదారులకు అందజేస్తామని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం స్కాంములకు,అవినీతి బెదిరింపులతోనే కాలం వెల్లదీశారని అన్నారు.పదేళ్లలో ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వకుండా,రెండేళ్లు ఎమ్మెల్సీగా,విప్ గా ఉండి కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంచే సోయి కౌశిక్ రెడ్డికి లేక ఇప్పుడు ధర్నాలు అంటే ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు.గత పది సంవత్సరాలుగా తెలంగాణ వ్యాప్తంగా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత నియోజకవర్గంలో సుమారు 3500 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని,అందుకే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని అన్నారు.కౌశిక్ రెడ్డి పై కావాలని ఎవరు కేసులు పెట్టలేదని తాను చేసిన దౌర్జన్యాలతో పాటు తననడవడిక సరిగా లేదని కేసులు నమోదయాయని అన్నారు.నాపై కన్ను పెడితే ఏకే 47 గన్ అవుతానని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుకుంటున్నారని,ఏకే 47 గన్ అయి ప్రజలను చంపుతారా అని ఆయన ప్రశ్నించారు?.కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటి నుంచి ఇప్పుడు బీఆర్ఎస్ వరకు కౌశిక్ రెడ్డి ఆగడాలపై ఎన్నో కేసులు నమోదు అయ్యాయని,కౌశిక్ రెడ్డి చరిత్ర మొత్తం కేసులమయం అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని అన్నారు.ఎమ్మెల్యే పద్ధతి మార్చుకోకుంటే ఊళ్ళలో తిరగనివ్వమని హెచ్చరించారు.త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు క్యాడర్ సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**ఇల్లందుకుంట మండల కేంద్రంలో చెక్కులు అందజేసిన ప్రణవ్..**

ఇల్లందుకుంట మండల కేంద్రంలో 17 మంది లబ్దిదారులకు 7 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.కాంగ్రెస్ పార్టీ పేదల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తుందని,అర్హులైన అందరికి ఆదర్శమైన ప్రజాపాలన అందిస్తామని అన్నారు.



## ప్రపంచ జనాభా దినోత్సవం అవగాహనా ర్యాలీ

### సరైన సమయంలో గర్భధారణ మరియు గర్భముల మధ్య అంతరము తల్లి బిడ్డలకు క్షేమదాయకం

జమ్మికుంట జూలై 11 (వాయిస్ టుడే): శుక్రవారం రోజు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది డాక్టర్ చందన, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని పురవీధుల గుండా తిరుగుతూ చిన్న కుటుంబం చింతలేని కుటుంబం,ఒక్కరు ముద్దు ఇద్దరు వద్దు,బాల్య వివాహాలు నరకానికి వాకిళ్లు పరిమిత కుటుంబం అపరిమిత ఆనందం,మేమిద్దరం మాకు ఇద్దరు, అపరిమిత కుటుంబం మానవ ప్రగతికి అవరోధం,అధిక జనాభా అనర్థాలకు మూలం వంటి నినాదాలతో ప్రపంచ జనాభా దినోత్సవం అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చందన, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ ప్రతి ఏటా జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటారు అని ఇది ప్రపంచ జనాభాలో పెరుగుతున్న సవాళ్లు, ప్రభావాలపై అవగాహన పెంచడానికి ఉద్దేశించిన ప్రపంచ కార్యక్రమం. పెరుగుతున్న జనాభా చాలా ఆందోళన కలిగించే విషయంగా అందుకే ప్రపంచ జనాభాకు సంబంధించిన కుటుంబ నియంత్రణ, లింగ సమానత్వం, పేదరికం, మాతృ ఆరోగ్యం, మానవ హక్కులు వంటి జనాభా సమస్యలపై ప్రజలకు అవగాహన పెంచడమే ప్రపంచ జనాభా దినోత్సవ లక్ష్యం. సామాజిక, ఆర్థిక, పర్యావరణ సమస్యలను విశ్లేషించడానికి ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటారు.అధిక జనాభాతో పలు సమస్యలు వస్తున్నాయని ఒక దేశ ప్రగతి అభ్యున్నతి ఆ దేశ జనాభా పై ఆధారపడి ఉంటుంది అని కుటుంబ నియంత్రణ, మహిళా సాధికారత: విద్యను ప్రోత్సహించడం వంటి సేవలకు ప్రాముఖ్యతను అందించడం జనాభా పెరుగుదలను నియంత్రించడానికి ముఖ్యమైనవని అవగాహన కల్పించడం జరిగింది. ఈ అవగాహన ర్యాలీ లో వైద్యులు డాక్టర్ చందన, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్,సూపర్వైజర్స్ రత్నకుమారి, అరుణ, కుసుమకుమారి,సదానందం, సాయికుమార్ నర్సింగ్ ఆఫీసర్, ఆరోగ్యశాఖ సిబ్బంది నరేందర్, సరళ, మంజుల, సాజిదాపర్వీన్,సావిత్రి,రజిత,సంధ్య వాణి, రాధా మరియు ఆశాలు పాల్గొన్నారు.




## కరీంనగర్‌లో పార్కింగ్ వెతలు

కరీంనగర్, జూలై 11(వాయిస్ టుడే): కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో సరైన పార్కింగ్ లేక వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరీంనగర్ పట్టణ వ్యాపార సముదాయాలకు గుండెకాయ అయిన టవర్ సర్కిల్ వద్దకు వివిధ మార్కెట్ పనుల కోసం వస్తున్న ప్రజలకు కలక్టరేట్ బంగ్లా ముందు పార్కింగ్ కోసం ఏర్పాటు చేసిన స్థలంలో అందరాకరంగా వెలుతురు లేకుండా ఉండడమే కాకుండా పార్కింగ్ కు అనువుగా లేక పోవడం ఇబ్బంది కరంగా మారింది. రోడ్డు పైన పార్కింగ్ చేస్తే ఫైన్ వేసే అధికారులు, పోలీసులు పార్కింగ్ స్థలం విషయంలో మాత్రం పట్టించుకోక పోవడం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజూ వందలాది ప్రజలు వ్యాపార నిమిత్తం టవర్ సర్కిల్ కు వస్తూ సరైన పార్కింగ్ సదుపాయం లేకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతే కాకుండా పార్కింగ్ స్థలంలో అందకారంగా ఉండడం వల్ల వాహనదారులు కుటుంబంతో సహా రావడానికి జంకుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పార్కింగ్ స్థలంను బాగు చేయాలని, కనీసం వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## రైతులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా పశువర్ధక శాఖ జేడీ రవీందర్ రెడ్డి



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 11: పశువైద్యశాలకు పశువుల చికిత్స కోసం వచ్చే రైతులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జెడి రవీందర్ రెడ్డి వైద్య సిబ్బందికి సూచించారు. బోయినపల్లి, విలాసాగర్ , కోరెం లోని పశువైద్యశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పశువైద్యశాలలలోని పలు రికార్డులను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. అత్యవసర సమయంలో రైతులు సంప్రదిస్తే స్పందించాలన్నారు. సీజనల్ వ్యాధులు సోకకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు సతీష్ శ్రీధర్ ఉన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

### TPUS జిల్లా అధ్యక్షులు గసికంటి శ్రీనివాస్

వాయిస్ టుడే ప్రతినిధి జూలై 11: విద్యారంగ సమస్యల పరిష్కరానికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని తపస్ జిల్లా అధ్యక్షులు గసికంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బోయినపల్లి మండలంలో శుక్రవారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా అయన మాట్లాడుతూ పి ఆర్ సి అమలు చేయడంతో పాటు ఆయుదు %ఋ% లను విడుదల చేయాలని 317 జీవో బాధితులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. కొత్త డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి జగన్ మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలరెడ్డి మండల అధ్యక్షులు శ్రీనివాస్ మరియు కార్యవర్గ సభ్యులు వెంకట్రావు, మధు, మోహన్ కృష్ణ, నరేష్, నరేందర్, పర్శరాం లు పాల్గొన్నారు.





## ఘనంగా కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 11: భారతీయ జనతా పార్టీ బోయిన్పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో, బిజెపి మండల అధ్యక్షులు ఎడపల్లిపరశురాం ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ జన్మదిన శుభ సందర్భంగా మొక్కలు నాటి, బోయినపల్లి చౌరస్తా వద్ద కేక్ కటింగ్ చేసి, స్వీట్స్ పంపిణి చేశారు"...

ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ.. బండి సంజయ్ కుమార్ ఒక సామాన్య కార్యకర్త నుండి జాతీయ స్థాయి నాయకునిగా మరియు కేంద్ర మంత్రిగా ఎదగడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. అనేక రకాల ప్రజా ఉద్యమాలు చేసి కింది స్థాయి నుండి వచ్చిన నాయకుడు అని అన్నారు. అలాగే కార్పొరేటర్ స్థాయి నుండి కేంద్ర మంత్రివర్యులుగా ఎదిగిన అయన జీవితం, నేటి కార్యకర్తలకు, యువకులకు ఆదర్శమన్నారు.

కష్టపడి పనిచేసే నిజాయితీ కలిగిన కార్యకర్తలకు కేవలం భారతీయ జనతా పార్టీలోనే గుర్తింపు ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో బండి సంజయ్ ఆ అమ్మవారి ఆశీస్సులతో మరింత ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, మాజీ మండలాధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి , భోగోజి గంగాధర్ చారి,రాజూరి కిరణ్, కొండం శ్రీనివాస్ రెడ్డి, మెరుపుల గంగాధర్ , సుంకపాక ప్రభు, జనగాం లక్ష్మణ్ సారంపల్లి రాజు , హనుమంత రెడ్డి, రాచర్ల రాజేశం ,చిలుముల రమేష్ ,నవీన్, కళ్యాణం అనిల్, మధు, విజయేందర్ రెడ్డి, మోడీ నిఖిల్, తిప్పర వేణి శ్రీనివాస్, మినుకుల శ్రీనివాస్ ,చంద్రయ్య, రజినీకాంత్, సాయికుమార్, రామానుజం, సావన్ పెల్లి అనిల్, నడిగోట్టు శ్రీనివాస్, అఖిల్, భాస్కర్ రెడ్డి, రమేష్ ,మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 11: బోయినపల్లి మండల కేంద్రంలోని జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు కేడిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో ఆ శాఖ మేనేజర్ గుంటి సాయి కుమార్ విద్యార్థులకు నోటుబుక్సులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మేనేజర్ గుంటి సాయి కుమార్ మాట్లాడుతూ.. ఐక్యరాజ్యసమితి 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిన సందర్భంగా అలాగే కేడీసీసీ బ్యాంక్ అధ్యక్షులు కొండూరి రవీందర్ రావు జన్మదినం పురస్కరించుకొని నోట్ బుక్ లను పంపిణీ చేసినట్లు తెలిపారు . విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థానాల్లో ఉండాలని కోరారు . తమ బ్యాంకు లో ఫిక్స్ డిపాజిట్ లపై ఇతర బ్యాంకుల కంటే అత్యధిక వడ్డీ అందిస్తున్నట్లు తెలిపారు అన్ని అవసరాలకు రుణాలు అందజేస్తున్నమని ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు బ్యాంకు సిబ్బంది ఉన్నారు.



## బతుకమ్మ తెప్ప, బస్ షెల్టర్ నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 11 : కొదురుపాక ఆర్ అండ్ ఆర్ కాలనీలో బతుకమ్మ తెప్ప, కరీంనగర్ వేములవాడ ప్రధాన రహదారిలోని కొదురుపాక ,నీలోజిపల్లి బస్ స్టాప్ వద్ద బస్సు షెల్టర్లు ఏర్పాటు చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు నాగుల వంశీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాగుల వంశీ మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ కాలనీకి వచ్చిన అనంతరం కాలనీలో బతుకమ్మ తెప్ప లేకపోవడంతో ప్రతి ఏడాది బతుకమ్మ నిమజ్జనాలకు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు చెప్పారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలో బతుకమ్మ తెప్ప నిర్మాణానికి స్థల కేటాయింపు జరిగినందున నిధులు కేటాయించాలని కోరడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. బస్ షెల్టర్లు లేకపోవడంతో ప్రయాణికులు ఎండకు వానకు అవస్థలు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో యువకుల కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరగా నిధులు కేటాయిస్తానని ఎమ్మెల్యే తెలిపినట్లు చెప్పారు. కార్యక్రమంలో నాగుల అంజయ్య గౌడ్ కుడుదుల రాయమల్లు. బాలగోని దేవయ్య కత్తెరపాక శ్రీనివాస్, డి అభిలాష్ మైలారం విక్కి, సట్ట తిరుపతి, సట్ట నరేష్ ఉన్నారు.



## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన మండల పంచాయతీ అధికారి

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 11 : మండలంలోని కొదురుపాక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని మండల పంచాయతీ అధికారి శ్రీధర్ ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా విద్యార్థులకు అందజేస్తున్న బోజనాన్ని పరిశీలించి రోజువారీగా విద్యార్థులకు అందజేస్తున్న . కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని విద్య కోసం అనేక నిధులను వెచ్చిస్తుందని విద్యార్థులకు మెరుగైన భోజనాన్ని అందజేయాలని అనంతరం విద్యార్థులను రోజువారీగా అందజేస్తున్న మెనూను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగుల వంశీతోపాటు పలువురు పాల్గొన్నారు.

# కోటి రూపాయల వ్యయంతో నిర్మితమైన మొబైల్ హాస్పిటల్ అంబులెన్స్ సేవలు ప్రారంభం

**ఎస్పీ రోహిత్ రాజు**


**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 11: చర్ల మండలంలోని చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన పూసుగుప్పలో శుక్రవారం మొబైల్ హాస్పిటల్ అంబులెన్స్ సేవలను ప్రారంభించడం జరిగింది.భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తో పాటు, జిల్లా కలెక్టర్ జితేష్.వి పాటిల్,ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ నిధుల ద్వారా విడుదలైన కోటి రూపాయల వ్యయంతో ఈ మొబైల్ హాస్పటల్ ను నిర్మించడం జరిగింది.చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సారథ్యంలో పోలీస్ శాఖ విశేష సేవలను అందిస్తుందని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఈ సందర్భంగా అన్నారు. పూసుగుప్ప గ్రామ పరిసర ప్రాంతాల్లో ఎవరికైనా అత్యవసర చికిత్స అవసరమైతే భద్రాచలం,కొత్తగూడెం పట్టణాలకి వెళ్లడానికి ఒకప్పుడు సరైన రహదారి కూడా లేదని,కానీ ఇప్పుడు ఇదే పూసుగుప్ప గ్రామానికి చర్ల నుండి అరగంట వ్యవధిలోనే చేరుకునే విధంగా రహదారిని ఇప్పుడు ఈ హాస్పిటల్ ని ప్రారంభించడంలో చర్ల పోలీసుల కృషి ఎంతగానో ఉందని అన్నారు.ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి సేవలను పరిసర ప్రాంతాల ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున అందవలసిన సంక్షేమ పథకాలు కానీ,అభివృద్ధి కార్యక్రమాలు గానీ ఆదివాసీ ప్రజలకు అందజేయడంలో జిల్లా పోలీసుల కృషి అభినందనీయం అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తుందని తెలిపారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున పోలీస్ శాఖ ఏజెన్సీ ప్రాంతవాసులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఎలాంటి సమస్యలున్నా సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించడంలో స్థానిక పోలీసు అధికారులు ఎల్లప్పుడూ ఆదివాసీ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు.సరిహద్దు చత్తీస్గడ్ రాష్ట్ర గ్రామాలైన రాంపురం,భీమారం గ్రామాల ప్రజలు కూడా ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం అంబులెన్స్ వాహన సేవలను ప్రారంభించారు.ఇటీవల పూసుగుప్ప నుండి రాష్ట్ర సరిహద్దు వరకు నూతనంగా నిర్మితమైన బీటి రోడ్డును పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ చర్ల ఇన్స్పెక్టర్ రాజు వర్మ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ చెన్నూరి శ్రీనివాస్, ఈ శ్రీనివాస్, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలను పసిగట్టే ర్యాంబో డాగ్‌తో తనిఖీలు



చిగురుమామిడి, జూలై 11(వాయిస్ టుడే) : మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చేందుకు పోలీసు యంత్రాంగం వినూత్న ప్రయత్నం చేపట్టింది. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ ఇతర మాదకద్రవ్యాల నిర్మూలన కోసం జాగిలాలతో తనిఖీలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలోని కిరాణా షాపులు, పాన్ షాపులు వంటి పలు చోట్ల శుక్రవారం పోలీస్ జగిలాలతో ఎస్.ఐ. ఆర్. సాయికృష్ణ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. మాట్లాడుతూ ఇక మీదట మండలంలోని అనుమానం ఉన్న ప్రతి చోట తనిఖీలు నిర్వహించబడుతాయని అన్నారు. మండలంలో గంజాయి, డ్రగ్స్ కి సంబంధించిన సమాచారం ఏమైనా ఉన్నట్లయితే నేరుగా పోలీసు స్టేషన్ కు గాని, 100 కి డయల్ చేసిగాని చిగురుమామిడి పోలీసులకు తెలుపాలని అన్నారు. మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చాలన్న సంకల్పంతో పోలీసు శాఖ నిరంతరం పనిచేస్తుందని, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు, నార్కోటిక్ జాగిలాలతో తనిఖీలు చేపడుతూ, మాదక ద్రవ్యాల రవాణా మరియు సరఫరా పై ఉక్కుపాదం మోపడం జరుగుతుందన్నారు.



## రామంచలో ఘనంగా ఉర్సు ఉత్సవాలు

**రెండు రోజులపాటు పెద్ద ఎత్తున సాగిన వేడుకలు..**

**దర్గా నిర్వాహకుడు మహమ్మద్ కరీంఖాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు..**

చిగురుమామిడి (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని రామంచ గ్రామంలో రెండు రోజులపాటు ఉర్సుఉత్సవాలను దర్గా నిర్వాకుడు మహమ్మద్ కరీంఖాన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. జిల్లాలోనే రెండో అతి పెద్దదిగా పోరొందిన ఈ దర్గాను ఉర్సు ఉత్సవాలకు విద్యుత్ బల్బులతో, పూలమాలలతో అద్భుతంగా ముస్తాబు చేశారు. దర్గాలో ఈనెల 10న రాత్రి నుండి 11న తెల్లవారుజాము వరకు నర్రా వేణుగోపాల్ రెడ్డి ఇంటి నుండి గంధం తీసుకొని ప్రత్యేక పార్థనలు చేస్తూ ర్యాలీగా దర్గా వద్దకు చేరుకున్నారు. ఈ ర్యాలీలో మండలంలోని వివిధ గ్రామాల నుండే కాకుండా పలు ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా వద్ద పెద్ద ఎత్తున హాజరైన భక్తుల కోసం అన్నప్రసాద కార్యక్రమంతోపాటు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కరీం ఖాన్ తెలిపారు. ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నమని, భక్తులకు అన్నదానం సైతం ఏర్పాటు ఏర్పాటు చేసినట్లు నిర్వహుకుడు కరీంఖాన్ వివరించారు. సందల్ ఊరేగింపులో పలు ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. రెండు రోజుల పాటు జరిగిన ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మహమ్మద్ కరీం ఖాన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫరీద్ బాబా, జిలాని, అఫ్జల్ ఖాన్, లడ్డు, షారుక్, ఇమ్రాన్, నవీన్, నవాజ్, అజీజ్ ఖాన్, సిద్ధంకి రాయమల్లు, ఖాతా తిరుపతి, రాచకొండ సంపత్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ఫండమెంటల్ లిటరసీ న్యూమరసి శిక్షణ కార్యక్రమం సందర్శన

**- జిల్లా విద్యాధికారి డి మాధవి**

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూలై-11 వాయిస్ టుడే: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్రెపల్లి లో జరుగుతున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల ఫండమెంటల్ లిటరసీ న్యూమరసి శిక్షణ కార్యక్రమం ను శుక్రవారం జిల్లా విద్యాధికారి డి మాధవి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులను ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, ఫండమెంటల్ లిటరసీ న్యూమరసి సమర్థవంతంగా అమలుపరుస్తూ విద్యార్థులందరికీ తెలుగు ఆంగ్లంలో చదవడం రాయడం గణితంలో చతుర్విధ ప్రక్రియలు నేర్పించాలని పలు రకాల సూచనలు చేయడం జరిగింది. నాసా రెండు వేల ఇరవై నాలుగు సర్వే రిపోర్ట్ ఫలితాలలో తెలంగాణ రాష్ట్రంలోనే పెద్దపెల్లి జిల్లా అత్యుత్తమ స్థాయిలో నిలిచిందని, తెలంగాణ రాష్ట్రంలో మూడవ తరగతి ఫలితాలలో ద్వితీయ స్థానమును, ఆరవ తరగతి ఫలితాలలో ప్రథమ స్థానంలో, తొమ్మిదవ తరగతిలో తృతీయ స్థానమును సాధించినందుకు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులందరి కి అభినందనలను తెలియజేశారు. అనంతరం ఫండమెంటల్ లిటరసీ న్యూమరసి అకాడమిక్ క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ఆరెపల్లి రాజయ్య కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు టి దివాకర్ , ఎస్ రత్నాకర్ రెడ్డి వి.కవిత మండలంలోని ఉపాధ్యాయులు ఎమ్మార్పీలు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా జూలై-11 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపాలిటీ ద్వారకనగర్ లో బీజేపీ రాష్ట్ర యువ నాయకులు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ యాభై నాలుగవ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వేగోళపు సదయ్య గౌడ్ మాట్లాడుతూ సుల్తానాబాద్ మున్సిపల్ కార్మికుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని బీజేపీలో ఉన్నతమైన పదవులు పొందాలని కోరారు.అనంతరం మున్సిపల్ కార్మికులతో సహపంక్తి భోజనం చేశారు. మున్సిపల్ కార్మికులకు సానిటేజర్ ,మాస్కులు,సబ్బులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొమ్ము తిరుపతి యాదవ్, లంక శంకర్, కామని రాజేంద్రప్రసాద్, గుడ్ల నరేష్, గజబింకర్ పవన్,బుర్ర సతీష్ గౌడ్ ,చిట్టవేన సదయ్య, గజబింకార్ పవన్,గుడ్ల వెంకటేష్,ఇల్లందుల అంజి గౌడ్,కందునూరి కుమార్,కల్వల శ్రీనివాస రెడ్డి, శేఖర్ మాస్టర్,విరగొని కిరణ్ గౌడ్,శానగొండ తిరుపతి చారి, ఎనగందుల సతీష్, వల్స సాయి,శ్రీగిరి సుధాకర్,పొన్నాల రవి, పోచంపల్లి ఈశ్వర్,శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద. నాగక్రిష్ణ , బయ్య అభిమన్యు**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 11: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల నాయకులతో సమావేశమవ్వడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద నాగకృష్ణ , బయ్య అభిమన్యు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కళాశాలలలో విద్యను అభ్యసిస్తున్న సైన్స్ విద్యార్థులకు సరైన ప్రయోగశాలలు లేకపోవడంతో వారు ప్రయోగాలు చేయడంలో వెనుకంజలో ఉన్నారని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరిని వారు ఖండించారు. కళాశాలలలో మరుగుదొడ్లు, ప్రహరీగోడలు సరిగ్గా లేక విద్యార్థుల నానా అవస్థలు పడుతున్నారు. వర్షాకాల నేపథ్యంలో కళాశాలల భవనములు శిథిలావస్థలో ఉండుట కారణంగా గోడలు తడిచి విద్యార్థులు కరెంట్ షాక్కు గురయ్యే అవకాశాలు ఉన్నాయని వాటి స్థానంలో అదనపు గదులు అదన భవనాలు నిర్మించాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. ఇన్ని సమస్యల వలయంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉండట కారణంగా విద్యార్థులు వీటిలో చేరడానికి ఎక్కువగా మొగ్గుచూపడం లేదని , సమస్యలను పరిష్కరించని పక్షాన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలను నిర్వహిస్తామని జిల్లా అధికారులను, ప్రభుత్వాన్ని వీరు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ కొత్తగూడెం టౌన్ నాయకులు సాయి సంతోష్ , కళాశాల నాయకులు అంజి , విగ్నేష్ , భరత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## నగరంలో విరివిగా ట్రాఫిక్ పోలీసుల తనిఖీలు

**డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనాల సీజ్**

కరీంనగర్,జూలై 11(వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణంలో ట్రాపిక్ సీఐ కరేముల్ల ఖాన్ ఆద్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వాహనాలను సీజ్ చేసి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదారులు విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని వాహనదారులకు సూచించారు.




## కోరెం లో టీవీ క్షయ వ్యాధిపై అవగాహన

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 11బీ రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కోరం గ్రామంలో క్షయ వ్యాధి పై అవగాహనను టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్య అధికారి డాక్టర్ ఆర్. కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ, ఎయిడ్స్ ,క్యాన్సర్, బీపీ, షుగర్ ,దీర్ఘకాళికా వ్యాధులు, మద్యపానం, పొగ తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉన్నాయని, క్షయ లక్షణాలు రెండు వారలకు మించి దగ్గు జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం,బరువు తగ్గడం వున్నవారు. తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ నిర్వహించిన కార్యక్రమంలో 92 మంది కి పైగా టీబీ స్క్రీనింగ్ చేశామని 25 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపించమన్నారు. 08 మంది సింథమాటిక్ వాళ్ళని ఎక్సరే వేములవాడ ఏరియా హాస్పిటల్ కు పంపించామని అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికీ 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు. అలాగే నిక్షయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్థులకు నెలకి 1000/- రూపాయలు పావష్టికహారం కోసం ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్, సూపర్‌వైజర్లు, శశికుమార్, హేమలత, ఎస్ టి ఎస్ గంగాధర్, హెల్త్ అసిస్టెంట్ లింగం కుమార్, అశోక్, ఆరోగ్య కార్యకర్తలు శ్యామల, మంజుల, ఉషా దేవి, వసంత, ఆశలు కల్పన శ్రీలత, భారతి ,మంజుల హిమబిందు, కోరం పంచాయతీ సెక్రెటరీ రవి మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి గంగుల కమలాకర్ అబద్ధపు మాటల్ని తీవ్రంగా ఖండిస్తున్న

**పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్**

కరీంనగర్, జూలై 11(వాయిస్ టుడే): మాజీ మంత్రి గంగుల కమలాకర్ వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాం వారు అధికారం కోల్పోయిన బాధలో ఇంకా అధికారంలో ఉన్నామనుకొని కేటీఆర్ హరీష్ రావులను తీసుకొస్తా అని నిద్రతేలుకొని మాట్లాడుతున్నట్టు అని పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ విమర్శించారు.బీసీ మంత్రిగా పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో 42 శాతం బీసీ లకు రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందులో భాగంగానే ఆర్డినెన్సు తెస్తున్నారు, గత ప్రభుత్వంలో బీసీ మంత్రిగా వున్నారు.మరి మీరు బీసీలకు ఏమీ చేశారు అని అడిగారు.ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ ఇస్తాం, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇంకా ప్రాసెస్ నడుస్తున్నది. కరీంనగర్ నియోజకవర్గంలో ప్రతి నిరుపేద ఇల్లు లేని వారికి ఇంద్రమ్మ ఇల్లు ఇవ్వడం కరీంనగర్ కాంగ్రెస్ కార్యకర్తగా మా బాధ్యత. జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్ అభివృద్ధిపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు, పొన్నం ప్రభాకర్ హయాంలో వచ్చినటువంటి అభివృద్ధి మీద చర్చకు మేము సిద్ధం. గత ఎంపీగా వారు కరీంనగర్ నుండి తిరుపతి రైలు, నర్సింగ్ కాలేజ్, జి ఎన్ ఎం బస్సులు, పాస్పోర్ట్ ఆఫీసు, కేంద్రీయ విద్యాలయము ఇలా అనేక అభివృద్ధి చేశారు. పేద ప్రజలు మర్చిపోకుండా సేవ చేసే కార్యక్రమాలు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తున్నారు. అభివృద్ధిపై సంక్షేమంపై ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన చరిత్ర మాది కరీంనగర్ పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వని చరిత్ర మీది. అనవసర ఆరోపణలు చేస్తూ కొత్త సంస్కృతికి చేర తీయవద్దు అన్నారు.బిఆర్ఎస్ పాలనలో లండన్ న్యూయార్క్ సిటీ లాగా అభివృద్ధి చేస్తానని ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నాణ్యతలేని పనులు చేసి కరీంనగర్ పట్టణాన్ని విద్యాసం చేసిండు వర్షం పడితే నీళ్లు ఎటుపోవాలి తెలవలేని పరిస్థితి సుందరీకరణ పేరుమీద కరీంనగర్ సిటీ రేనివేషన్ ( కేసిఆర్) అని చేసిన పనులు ఏమున్నాయో మోసం చేసి ఇప్పుడు మాకు నీతులు, సూక్తులు చెప్పవద్దు అన్నారు. మీడియా సోదరులకు ఇండ్ల స్థలాల విషయంలో హడావిడిగా మీరిచ్చిన పట్టాల మీద సర్వే నంబర్లు లేక హద్దులు చూపించగా మీరు చేసిన చర్యల వల్ల ఈరోజు వారికి స్థలాల కేటాయింపులు జాప్యం జరుగుతుంది అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కంకణాల అనిల్, ఇమ్రాన్, రోడ్ల సతీష్, దేవేందర్ పటేల్ ఆసిఫ్, హరీష్, చిరు, మధు, శంకర్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 12 జూలై 2025




## గన్నవరం లో 1కె రన్ నిర్వహించిన న్యాయవాదులు

(కృష్ణా జిల్లా) గన్నవరం: మీడియేషన్ ధ్వారా కేసుల పరిష్కారమే మధ్యవర్తిత్వం పై దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రచారంలో భాగంగా సీనియర్ న్యాయమూర్తి అరుణ శ్రీ అధ్వార్యాన్న 1కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సివిల్ జడ్జి గాయత్రీ, సీనియర్ న్యాయవాదులు అనుమోలు వెంకటేశ్వరరావు, ఎస్ వి ఎస్ ఆర్, సిహెచ్ఏ.నీరజ,సక్కుబాయ్,బార్ అధ్యక్షులు కె.సుబ్రహ్మణ్యం, జి.రవి,కోర్టు సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు




## అధిక జనాభా అనర్థాలకు మూలం

### మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్

హుజూర్ నగర్ జులై 11( వాయిస్ టుడే ప్రతినిధి) జూలై 11 ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది హుజూర్ నగర్ మండలం లింగగిరి గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ అధిక జనాభా అనర్థాలకు మూలమన్నారు. జనాభా వృద్ధి వలన ఆర్థిక అసమానతలు, నిరుద్యోగంపెరిగి ఆహార కొరత ఏర్పడతాయన్నారు. కుటుంబ నియంత్రణ అనేది జనాభా నియంత్రణ మాత్రమే కాదని మహిళల ఆరోగ్యంతో పాటు దంపతులు తమ జీవితాల్లో సంతోషంగా, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా.. ఆరోగ్యంగా గడపడానికి అవసరమైన స్వేచ్ఛ ఇస్తుందనీ.,కుటుంబ ఆదాయంపై ఒత్తిడి తగ్గుతుందనీ ,జనన, మరణాలు రేట్ మరియు గర్భిణీ మృతులు తగ్గుతారు. పిల్లలు ఆరోగ్యంగా పెరగ గలిగే పరిస్థితి ఉంటుంది. ఇవన్నీ సాధించాలంటే కుటుంబ నియంత్రణ తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్లు నూర్జహాన్ బేగం, నర్సింగ్ ఆఫీసర్ రత్నమేరీ, సూపర్వైజర్ పద్మ, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్ ల్యాబ్ టెక్నీషియన్ రమేష్, ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## విత్తనాల సేకరణలో ఆసక్తి చూపిన విద్యార్థికి ప్రోత్సాహం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 11: విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ-వాతావరణ సమతుల్యత, చెట్ల పెంపకం పట్ల పూర్తి అవగాహన కలిగించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాఠశాల విద్యార్థులచే విత్తనాల సేకరణ అనే వినూత్న పథకాన్ని ప్రవేశపెట్టారు. దీనికై బహుమతులను కూడా ప్రకటించారు. కొత్తగూడెం మండలంలోని రెండు కాంప్లెక్స్ లలో రామవరం, కూలీలైన పాఠశాలలు విజేతలుగా నిలువగా, మండల స్థాయిలో రామవరం ప్రథమ స్థానంలో నిలిచింది. కాగా కూలీలైన పాఠశాల 10వ తరగతి విద్యార్థి సంతోష్ కుమార్ స్వయంగా ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తూ 30 రకాల విత్తనాలను సేకరించాడననే సమాచారంతో మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్, విద్యార్థి గూర్చి తెలుసుకొని ప్రోత్సాహిస్తూ నూతన వస్త్రాలు, స్టడీ మెటీరియల్, బూట్లను బహుకరించారు. తండ్రి కూలీ అయిన తరగతిలో ప్రథమ స్థానంలో నిలవడం పట్ల హర్షం ప్రకటిస్తూ, పట్టుదలతో కష్టపడి చదువుతూ ఉన్నత భవిష్యత్తును సాధించాలన్నారు.

## అర్హులైన పేదలకు ఇండ్లను మంజూరు చేయాలి: యల్క సోమయ్య గౌడ్



హుజూర్ నగర్ జులై 11 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలో కోటి ఆశలతో ఎదురుచూస్తున్న అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలని ఫణిగిరి గుట్ట ఆదర్శ కాలనీ ఇళ్ళ సాధన కమిటీ అధ్యక్షులు యల్క సోమయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సాధన కమిటీ బృందం గుట్ట వద్ద నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలించిన అనంతరం సోమయ్య గౌడ్ మాట్లాడుతూ హుజూర్నగర్ పట్టణ పేదల సొంతింటి కల నెరవేర్చాలనే ఒక గొప్ప సంకల్పంతో రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి రామస్వామి గుట్ట వద్ద 2160 ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టారని వారి సంకల్పం నెరవేరెందుకు పట్టణంలోని అర్హుల గుర్తించాలని పారదర్శకంగా పంపిణీ ఉండాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి మందడి విశాల సభ్యులు ఉప్పతల్లా గోవింద్ షేక్ రహీం నందిపాటి సైదులు నగరికంటి అంజయ్య షేక్ అక్బర్ చల్లా జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**కోటి రూపాయల నిధులతో**

**సిసి రోడ్ల నిర్మాణాలు**

**ఋఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం**

**ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జూలై-11 వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కదంబాపూర్, తొగరాయి గ్రామాలలో కోటి ఐదు లక్షల రూపాయలతో సిసి రోడ్లు డ్రైనేజీలా నిర్మాణాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేపట్టారు. తొగర్రాయి గ్రామంలో సమ్మక్క సారలమ్మ గద్దెల నిర్మాణానికి ప్రహరీ, ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ కదంబ పూర్ లో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభించారు.అనంతరం కదంబాపూర్ తొగర్రాయి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, పేదలకు ఇల్లు, రేషన్ కార్డులు అందించి మహిళలను మహారాణులు గా మార్చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రెండు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల రేషన్ కార్డుల మంజూరి పత్రాలను అందించారు.

రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి పది లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు ఐదు వందల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి సంక్షేమ కార్యక్రమాలను ఇప్పటివరకు అర్హులైన ప్రతి కుటుంబానికి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం గ్రామాలలో మానేరు పరివాహగ ప్రాంతం నుండి ఇసుక, మట్టిని అమ్ముకున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం మానేరు పరివాహక ప్రాంతం నుండి ఇసుకను లారీల ద్వారా విక్రయించకుండా కేవలం గ్రామాలలో ట్రాక్టర్ ద్వారా నియోజకవర్గంలో ఉదయం ఆరు గంటల నుండి సాయంకాలం ఆరు గంటల వరకు సరఫరా చేసే విధంగా సౌకర్యాన్ని కల్పించామని ప్రజలకు విడతల వారీగా ఇచ్చిన హామీలన్నీ అమలు పరుస్తామని ఎంతమంది ఇందిరమ్మ గృహాలు నిర్మించుకుంటే అంతమందికి అందించేందుకు కృషి చేస్తామని రైతులకు ఎలాంటి కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేస్తున్నామని రైతు బీమా రైతు భరోసాను అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు తాను తమ నాయకులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని ఏ సమయంలోనైనా ప్రజల కోసమే సేవ చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. గర్రెపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని రాబోవు రోజులలో ప్రతి మహిళకు సంవత్సరానికి రెండు చీరలు అందించేందుకు కృషి చేస్తున్నామని గతంలో మహిళ గ్రూపులకు కొనసాగించిన పావలా వడ్డీ రుణాలు గ్రూపు సభ్యులలో మరణించిన వారికి బీమా సౌకర్యాలను తిరిగి కల్పిస్తున్నామని ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర%శీ% నర కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. త్వరలో మహిళలతో పెద్దపల్లి హెడ్ కోటర్ లో మంత్రి సీతక్కతో మహిళలకు సంబంధించిన వివిధ అంశాలపై సమావేశాన్ని ఏర్పాటు కు కృషి చేస్తానని పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే అవకాశం ఉంటుందని. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సాయిరి మహేందర్, దన్నాయక్ దామోదర్ రావు, సుల్తానాబాద్ మున్సిపల్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, కల్లేపల్లి జానీ, ధన నాయక్ శ్రీనివాసరావు, పన్నాల రాములు, అమిరి శెట్టి రాజలింగం, సంతోష్ రావు, ఉస్తేం గణేష్, ఉప్పు సంపత్, ముద్దసాని సురేష్ రెడ్డి, మూల సత్యం గౌడ్, గోస్కుల సదయ్య, కొమురయ్య, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఏ ఈ సచిన్, గడ్డం అనిల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..



## బోనాల పండుగకు ముందస్తు ఏర్పాట్లు చేయండి

### మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన బి. ఆర్.ఎస్ పార్టీ

వాయిస్ టుడే న్యూస్,జులై 11 మేడిపల్లి : బోనాల పండుగను పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న దేవాలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున మున్సిపల్ కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు.ఈ నెల 20వ తేదీన బోనాల పండుగ జరగనున్న నేపథ్యంలో ప్రజల ఆత్మీయతకు అద్దంపట్టే విధంగా ఆలయాల వద్ద పూల అలంకరణ, రంగుల వెలిగింపులు, విద్యుత్ దీపాలు, శబ్ద వ్యవస్థల ఏర్పాట్లు చేయాలని పార్టీ నాయకులు కోరారు. ముఖ్యంగా మహిళలు, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగలో పాల్గొనే విధంగా ఆలయాల వద్ద పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయాలు, తాత్కాలిక శౌచాలయాలు ఏర్పాటు చేయాలని, దేవాలయాలకు వెళ్లే రహదారులపై గుంతలు పూడ్చి, స్ట్రీట్ లైట్లను పునరుద్ధరించాలంటూ నగర బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరిమహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, లేతకుల మాధవి రఘుపతి రెడ్డితో కలిసి మున్సిపల్ కమీషనర్ త్రిశేశ్వర్ రావుకు వినతిపత్రం అందచేశారు.గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించిన తీరును గుర్తుచేసిన బీఆర్ఎస్ నాయకులు, ఈ ఏడాది కూడా అదే ఉత్సాహంతో, ప్రజల మనోభావాలకు తగిన ఏర్పాట్లు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, జావీద్ ఖాన్, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, బాలరాజు,యాసారం శ్రీనివాస్, కోనేటి వెంకట్, పింగళి జోగిరెడ్డి, గడీల జగన్ రెడ్డి, శ్యామల నరసింహా, అశోక్, సతీష్, మల్లం వెంకటేష్ గౌడ్, ఉపేందర్, కిరణ్ నాయక్, శంకర్ రావు, పాశం నరేందర్, కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటిశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం: నాయిని

**ప్రభుత్వం అందించే సహకారాలను సద్వినియోగం చేసుకోవాలి**

**మహిళా స్వయం ఉపాధి సంఘాలకు 2 కోట్ల 40లక్షల చెక్కు అందజేత**

కాజీపేట, వాయిస్ టుడే: కోటి మంది మహిళలను కోటిశ్వరులను చెయ్యడమే ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యం అని ప్రభుత్వం మహిళా సాధికారాతకు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాజీపేట్ ఫాతిమానగర్ లోని బాలవికాస భవనంలో మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ 2కోట్ల 40లక్షల చెక్కును స్వయం ఉపాధిత సంఘాలకు అందజేయ్యడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. యూనియన్ బ్యాంకు వారు ముందుకొచ్చి ఇలాంటి మంచి కార్యక్రమాలకు సహకారాన్ని అందించినందుకు వారిని అభినదించారు. ప్రజా పాలనలో ప్రతి మహిళా ఒక ఇందిరా గాంధీ లాంటి శక్తివంతమైన మహిళగా ఎదగాలని ఎమ్మెల్యే నాయిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పై, స్థానిక కార్పొరేటర్లు మానసరాంప్రసాద్, సర్తాజ్ బేగం, విజయశ్రీ రజాలీ మరియు యూనియన్ బ్యాంకు అధికారులు, మెప్మా అధికారులు, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూజీడీ అభివృద్ధి పనులలో వేగం పెంచాలి

**అధికారులను కోరిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.**

**అయోధ్య నగర్ నుండి సుమ కాలనీ మీదుగా నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల పరిశీలన.**



వాయిస్ టుడే న్యూస్, జులై 11 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మొదటి వార్డులో రూ.80 లక్షల వ్యయంతో అయోధ్య నగర్ నుండి సుమ కాలనీ మీదుగా చెరువు వరకు చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పైపులైన్ పనులలో వేగం పెంచాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, అధికారులను కోరారు. కాలనీ ప్రజలతో కలిసి పనులను పరిశీలించారు. వర్షాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని అలాగే కాలనీ పరిధిలోని ప్రజలు తమ తమ ఇండ్లకు వ్యక్తిగత లైన్లను అధికారుల, కాంట్రాక్టర్ సమన్వయంతో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఎంతటి వరదలు వచ్చినా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుతో అయోధ్య నగర్, సుమ కాలనీ ప్రజలకు వరద నీటి సమస్య తలెత్తదన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని, మున్సిపల్ అధికారులు పారిశుధ్ధ్య నిర్వహణ క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. అలాగే సీసీ రోడ్డు పునర్నిర్మాణం పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు నిర్మల, బీఆర్ఎస్ నాయకులు, సుమ కాలనీ అధ్యక్షులు పన్నాభాయ్, ఖైసర్,అక్షిత్ యాదవ్,శ్యామ్ రావు, చంద్రశేఖర్, శరత్, అనిల్, బాబూరావు, రామకృష్ణ రావు, జ్యోతి, శారదా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు తడి చెత్త,పొడి చెత్తలను వేరు చేయాలి

**బోడుప్పల్ 5వ డివిజన్లో ప్రజలకు అవగాహన.**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న కమిషనర్ శైలజ, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి.**

వాయిస్ టుడే న్యూస్, జులై 11 బోడుప్పల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ ఐఐసిటి కాలనీలో తడి చెత్త,పొడి చెత్త వేరు చేయు విధానం,కంపోస్టు తయారు చేయు పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ శైలజ,స్థానిక మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని కాలనీవాసులకు పరిసరాల పరిశుభ్రత,ఇంటిలో తడి పొడి చెత్తలను వేరు చేసే పద్ధతులను వివరించారు.అనంతరం మున్సిపల్ సిబ్బందిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఐ.ఐ.సి. టీ, కాలనీ అధ్యక్షులు వసంతరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ అంజిరెడ్డి, సెక్రటరీ నరసింహరెడ్డి, బుచ్చిరెడ్డి, రుద్రధాస్,ముకేశ్ మరియు పబ్బు సత్యనారాయణ మరియు కాలనీ వసూలు తదితరులు పాల్గొన్నారు.

